

మాట్లాడాల్సిన చోట మౌనంగా ఉండటం.. మౌనంగా ఉండాల్సిన చోట మాట్లాడటం.. రెండు తప్పే

- డా బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 158 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (06-08-2023) | పేజీలు : 8

# జగన్ అనే దుష్ట పాలకుడిపై సమష్టిగా పోరాడదాం

- వైసీపీ రాక్షస పాలన నుంచి రక్షించకపోతే ఏపీని మరచిపోవచ్చు.
- సామాన్యులకు రాజకీయాలెందుకు అనేది జగన్ భావన
- అన్నీ ఆలోచించే వాలంటీర్ల వ్యవస్థ గురించి మాట్లాడాను
- సర్వేలు, నివేదికల ఆధారంగా ఎన్నికలకు వెళతాం
- వచ్చే ఎన్నికల్లో చాలా గొడవలు జరుగుతాయి...
- జగన్ తన రాజకీయ ఆధిపత్యాన్ని వదులుకోవడానికి ఇష్టపడ
- బెదిరింపులకు లొంగిపోని బలమైన రాజకీయం చేద్దాం.
- జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



**మంగళగిరి, (జనస్వరం) :** 'వచ్చే ఎన్నికల్లో చాలా గొడవలు జరుగుతాయి. జగన్ అనే వ్యక్తి తన దగ్గరున్న అధికారం అనే దండాన్ని వేరేవాళ్లకి ఇవ్వడానికి ఏ మాత్రం ఇష్టపడే వ్యక్తి కాదు. తన రాజకీయ ఆధిపత్యం వదులుకునే వ్యక్తి అస్సలు కాదు.. జనసేన ప్రజా బలంతోనే ఆ అధికారాన్ని చేజిక్కించుకోవాలి. రాష్ట్రం బాగు కోసం జగన్ నుంచి అధికారాన్ని తప్పించాల్సిన అవసరం ఉంది. ఎన్నికలకు సమయం దగ్గర పడింది. ప్రస్తుత పరిస్థితులు గమనిస్తే ముందస్తు ఎన్నికలు తథ్యంగా కనిపిస్తున్నాయ'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం సాయంత్రం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసేన ప్రభుత్వం ఏర్పడుతుంది. నాయకుడిగా నా వంతు ప్రయత్నాన్ని త్రికరణ శుద్ధితో చేసుకుంటూ వెళ్తాను. ప్రకృతి వనరులు అనేవి ఏ ఒక్కరి సొత్తు కాదు. జగన్, అతని అనుచరుల సొంత ఆస్తులు అంతకంటే కాదు. రాజ్యాంగం ప్రకృతి వనరుల మీద అందరికీ సమాన హక్కులు ఇచ్చింది. జీవించే హక్కు ఇచ్చింది. నేను జగన్ లాంటి వ్యక్తికి భయపడేవాడిని కాదు. భయపడితే ఇంకా భయపెడతారు. కచ్చితంగా ఈ ప్రయాణంలో సమష్టిగా ఒక గొప్ప మార్పు కోసం ప్రయాణం చేద్దాం. పరాజయం తాలుకా నిశబ్దాన్ని ఇప్పటి వరకు భరించాం. ఆశయం కోసం పనిచేసి ఓడిపోవడం బాధ కలిగించినా సమాజం మీద బాధ్యతతో నిలబడి ఉన్నాం. ఇక నుంచి మంగళగిరి మన నివాస స్థానం. ఆంధ్రప్రదేశ్ నుంచే పవన్ కళ్యాణ్ రాజకీయాలు చేస్తాడు. దీనిని మీరు కూడా ప్రజలకు బలంగా చెప్పండి.

**జగన్ వచ్చాక దోపిడీ విశ్వ రూపం**

రాజకీయాల్లోకి ఎవరూ రాకూడదు. సామాన్యుడు అసలు రాజకీయం చేయకూడదు అనే పరిస్థితి ఎప్పటి నుంచో ఉంది. రాజకీయాల్లో బెదిరింపులు, దోపిడీలు, అవినీతి, అక్రమాలు ఇవన్నీ చూసి సామాన్యుడు మనకు రాజకీయం ఎందుకులే అనుకునేవాడు. జగన్ అధికారంలోకి వచ్చాక ఇది మరింతగా విశ్వరూపం దాల్చింది. అడిగితే కేసులు, ప్రశ్నిస్తే హత్యలు, ఎదిరిస్తే మనిషిని కనిపించకుండా చేయడం చేస్తున్నారు. కనీసం సామాన్యుడు సాధారణంగా బతకడానికి కూడా భయపడే పరిస్థితులు తెచ్చారు. జరుగుతున్న పరిణామాలు నాకేం సంబంధం అని సామాన్యుడు అనుకుంటే అప్పటి నుంచే సమాజ నాశనం ప్రారంభం అవుతుంది. సమష్టిగా అందరూ ఒక్కటై రాజ్యాంగ హక్కులను బతికించుకోవడానికి పోరాడదాం.

**ఈ దఫా 2019 మోడల్ అనుసరించను**

వచ్చే ఎన్నికల్లో గెలుపే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళతాం. గతంలోనే ఇవ్వాల్సిన అవకాశాలు, చేయాల్సిన ప్రయోగాలు సమాజంలో మార్పు కోసం చేశాం. ఈ దఫా 2019 మోడల్ అనుసరించను. ఈసారి కచ్చితంగా బలమైన వ్యూహంతో రాజకీయం ఉంటుంది. సర్వేలు, రిపోర్టులు ఎప్పటికప్పుడు తెప్పించుకొని దానికి అనుగుణంగానే ముందుకు వెళతాం. జనసేన పార్టీ ఎక్కడ నెంబర్ వన్ స్థానంలో ఉందో అక్కడ పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా మన ప్రణాళికలు ఉండాలి. నెంబర్ 2 స్థానంలో ఉన్న చోట బలంగా పనిచేసి మొదటి స్థానానికి వచ్చేలా ప్రయత్నం చేద్దాం. మూడో స్థానంలో ఉంటే కనుక అందర్నీ కలుపుకొని వెళ్లి పార్టీ కోసం కష్టపడాలి. కనీసం అక్కడ పార్టీని రెండో -స్థానంలో అయినా తీసుకురావాలి. పదివేల ఓట్లు తెచ్చుకోలేనివారు కూడా నాయకులు అయిపోవాలని భావిస్తున్నారు. నా పక్కన నిలబడితే ఓట్లు పడవు. నా కోసం వచ్చేవారే తప్ప మీ కోసం వచ్చేవారు ఉండరు. ముందు ప్రజల్లో బలంగా పని చేసి కనీసం పదివేల మంది మద్దతు కూడగట్టా తయారు కావాలి. కచ్చితంగా రాజకీయాల్లో ప్రజల కోసం పని చేస్తున్న నాయకులు కార్యకర్తల కోసం ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది. ఓట్లు కొనమని నేను చెప్పను. కానీ కచ్చితంగా కార్యకర్తల కోసం ఖర్చు చేయండి.

**త్యాగం, బాధ్యత, జవాబుదారీతనం అవసరం**

శ్రీకాళహస్తిలో కొట్టే సాయి అనే జనసైనికుడిపై పోలీస్ అధికారిణి చేయి చేసుకోగానే నేను వెంటనే స్పందించాను. అక్కడికి వచ్చి నేరుగా ఎస్పీతో మాట్లాడాను. అలాంటి ఓదార్పు కచ్చితంగా జనసైనికులకు సాంత్వన చేకూరుస్తుంది. ఇటీవల సత్యవేడులో ఏడు మంది. జనసైనికులు నిరసన కార్యక్రమంలో భాగంగా దిష్టిబొమ్మ దహనం చేశారనే కారణంతో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వారికి కనీస ఓదార్పు ఇవ్వడంలో మనం వెనుకబడ్డాం. ప్రతి విషయానికి నేనే స్పందించాలని లేదు. జనసేన నాయకులు కూడా ఆ బాధ్యత తీసుకోవాలి. నేను నాయకులను లాఠీ దెబ్బలు తినమనడం లేదు. కష్ట కాలంలో జనసైనికులకు అండగా నిలబడి కాస్త వారికి ధైర్యం ఇస్తే వారు ఖచ్చితంగా పార్టీ కోసం మరింత బలంగా పోరాడుతారు. నా చుట్టూ తిరిగితే నాయకులు కాలేరు. ప్రజలు మన వెంట నడవాలంటే పదవులు కాదు గుణగణాలు ముఖ్యం. నాయకులు అని ప్రజలు చెప్పుకుంటేనే విలువ పెరుగుతుంది. జనసేన నాయకులకు త్యాగం, బాధ్యత, జవాబుదారీతనం ఖచ్చితంగా అవసరం. ఆ మూడు ఉంటే ప్రజలు కచ్చితంగా మీ వెంట నడుస్తారు. పార్టీలో పదవుల కోసం సీట్లు కోసం ఎవరు డబ్బులు అడిగినా వారిని ఎంటర్ టైన్ చేయకండి, డబ్బులు ఇచ్చి నష్టపోకండి. కచ్చితంగా జనసేన పార్టీ పూర్తి పారదర్శకంగా పదవులు, సీట్లు ఇస్తుంది.

**యువతకు అవకాశం ఇద్దాం.**

కొత్త నాయకత్వం అనేది ఏ పార్టీకి అయినా అవసరమే. రాజకీయాల్లో కూడా రిటైర్మెంట్ ఉంటుంది. వయసు దాటిపోయాక కూడా నేనే నాయకుడ్ని నాదే అధికారం అనుకుంటే చెల్లదు. 20 ఏళ్ల తర్వాత ఎవరికైనా కొత్త నాయకత్వం విలువ తెలుస్తుంది. నేను కూడా వృద్ధాప్యంలో రాజకీయాల్లోకి రాలేదు. సరైన సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చానని భావిస్తాను. నాయకులు కూడా నిత్య విద్యార్థిలా ఉండాలి. అవసరమైన విషయాల పట్ల దృష్టి పెట్టండి. ఎవరో వచ్చి నాయకులను తయారు చేయరు. ప్రజల కోసం పోరాటం చేస్తే వారే. మనల్ని నాయకులుగా గుర్తిస్తారు. నీతి, నిజాయతీగా పనిచేసే జనసేన పార్టీ అంటే ప్రజలకు అభయం... అక్రమాలు చేసే వైసీపీకి భయం.

**నన్ను ప్రశ్నించిన తిరుపతి ఎస్పీ హోమ్ మంత్రిని కూడా ప్రశ్నించాల్సింది.**

వాలంటీర్ల మీద పూర్తి అవగాహనతోనే మాట్లాడాను. గత రెండు సంవత్సరాలుగా నా దగ్గరకు వస్తున్న ప్రతి అంశాన్ని, ప్రతి మాటను పూర్తి స్థాయిలో విశ్లేషించిన తర్వాతే వాలంటీర్ల వ్యవహారం మీద బహిరంగ సభలో మాట్లాడాను. వాలంటీర్లు వైసీపీకి ఎలా ప్రైవేటు సైన్యంగా మారి ప్రజల వ్యక్తిగత డేటాను ఎవరికి అందిస్తున్నారు అన్నది పూర్తిగా తెలుసుకుని దాన్ని ప్రజలకు తెలియచేశాను. తిరుపతిలో ఓ యువకుడు చౌక డిపో బియ్యం అడిగినందుకు వాలంటీర్ల తన ఇంటిని

మిగతాది 4 లో ...

# వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేస్తోంది

- వైసీపీ అరాచకాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- నాలుగేళ్లలో అన్ని వర్గాలకు అండగా నిలబడ్డాం
- కౌలు రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాం
- ఈ నెల 10 నుంచి విశాఖలో మూడో విడత వారాహి యాత్ర
- క్షేత్రస్థాయి పర్యటనలో వైసీపీ అవినీతిని ఎండగడదాం.
- విస్తృత స్థాయి సమావేశంలో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్
- మనం యుద్ధం చేయబోతున్నది ఒక బ్రహ్మ రాక్షసుడితో : పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు


**మంగళగిరి, (జనస్వరం) :** ప్రభుత్వంలో ఉన్న అన్ని వ్యవస్థలను వైసీపీ నాశనం చేస్తోందని, వైసీపీ విధానాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాలసీలు, విధానాలు, అన్యాయాలపై ప్రశ్నిస్తున్న వారిపై దాడులు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేశారన్నారు. వారాహి విజయ యాత్రకు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు... ఇదే ఉత్సాహంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించి ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. బటన్ నొక్కామని గొప్పగా చెప్పుకొంటున్న ముఖ్యమంత్రి మోసాలు, మాయలు మనమే ప్రజలకు చెప్పాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ "రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడే వారు

మిగతాది 4 లో ...

# వైసీపీ హయాంలో సాగునీటి రంగానికి తీవ్ర అన్యాయం

- కనీస మరమ్మతులకు నోచుకోని కాలువలు, ఇరిగేషన్ డ్రెయిన్లు, లాకులు, షట్టర్లు
- నీటి తీరువా నిధులతోనే మరమ్మతులు చేసుకోవాలని ప్రభుత్వం షరతులు
- విధిలేని పరిస్థితుల్లో సొంత నిధులతో కాలువల మరమ్మతులు చేపడుతున్న రైతులు
- తెనాలి నియోజకవర్గంలో అన్ని పంట కాలువల పరిస్థితి అధ్వాన్నం
- తెనాలి మీడియా సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

తెనాలి, (జనస్వరం) : వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని, రైతులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయ్యారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో పర్యటించినా సాగునీటి ప్రాజెక్టుల తుప్పుపట్టిన గేట్లు, కదలని లాకులు, నెర్రలిచ్చిన కాలువ గట్లు దర్శనమిస్తున్నాయని అన్నారు. నాలుగేళ్లుగా కనీస నిర్వహణ లేక.. కాలువల వెంట లీకేజీలు, డ్యామేజీలే కనిపిస్తున్నాయని, ముఖ్యంగా కృష్ణా పశ్చిమ డెల్టా ఆయకట్టులో సాగునీటి సౌకర్యాల దుస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. శుక్రవారం తెనాలిలో మీడియాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వస్తే కష్టాలు తీరుతాయి. కన్నీరు తుడుస్తాడని నమ్మి. రైతులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున వైసీపీకి ఓట్లు వేసి గెలిపిస్తే వాళ్ల నమ్మకాన్ని ప్రభుత్వం వమ్ము చేసింది. ముఖ్యంగా రైతులను చేయాల్సి ఉంటుంది. కాలువలకు నీళ్లు వదిలాక మరమ్మతులకి టెండర్లు పిలిచారు. ఇదీ వైసీపీ పాలన, ఈ ప్రభుత్వం నిలువునా ముంచింది. ఏటా కాలువలకు నీళ్లు విడుదల చేస్తారు. దీనికి ముందే కాలువలను, లాకులు, షట్టర్లను



మిగతాది 4 లో ...

## ఎడిటోరియల్

# నీచ నేత నిజ స్వరూపం!

"గురువుగారూ! నాదో సందేహమండీ..."

"రాజకీయాల్లో సందేహాలుండకూడదురోయ్. వెంటనే తీర్చేసుకో..."

"అదేంటండీ? ఎంత రాజకీయాల్లో ఉన్నా సందేహాలు రాకుండా ఎలా ఉంటాయి సార్. ఓ మంచి పని చేస్తున్నప్పుడు అది మంచి ఫలితాలు ఇస్తుందోలేదోననే అనుమానం వస్తుంది కదండీ?"

"ఓరెర్రోడా! అసలు రాజకీయాల్లో మంచి పనులెక్కడుంటాయిరా, మంచిగా కనిపించేవే తప్ప?"

"ఏంటో గురూగారూ! మీ మాటలు తికమకగా ఉంటాయండి. మంచిగా కనిపించడమేంటండీ?"

"ఒరేయ్. నువ్వు అసలు సంగతి మర్చిపోయి మాట్లాడుతున్నావురా. నువ్వు నా దగ్గరకు వస్తున్నదెందుకు? నీచ రాజకీయాలు నేర్చుకోడానికే కద? మరలాంటప్పుడు ఇక మనం ఉన్నదున్నట్టు మాట్లాడేసుకోవాలి కానీ, మంచేంట్రా మంచి?"

"అవునండోయ్. మనసా వాచా కర్మణా నీచ మార్గంలో వెళుతున్నప్పుడు ముసుగులెందుకు లెండి. అదేగా మీరు చెప్పదలుచుకున్నది?"

"పాయింట్లోకి వచ్చావురా. ఇంతకీ నీ సందేహమేంటో చెప్పలేదు..."

"అదే గురూగారూ! ఇంతకాలంగా మీ దగ్గర రాజకీయ పాఠాలు నేర్చుకుంటున్నాను కదండీ? అసలు నేను ఏ మాత్రమైనా పనికొస్తానా లేదా అనే సందేహం పీడిస్తోందండి..."

"వహార్నీ! అదా? మా చెడ్డ సందేహమే వచ్చిందిరా. మరయితే నువ్వు ఏ మాత్రం రాటుదేలావో తెలియడానికి ఓ పరీక్ష పెడతాను. సరేనా?"

"ఏం పరీక్షండీ అది?"

"ఇప్పుడు నేనొక రాజకీయ నాయకుడిలాగా మాట్లాడుతాను. అతనెవరో నువ్వు కనిపెట్టాలి. అంతేకాదురోయ్. అతగాడు ప్రజల ముందు వేదికలెక్కి ఎలా మాట్లాడుతాడో నేను చెబుతాను. నువ్వు మాత్రం అతని మనసులో అసలు మాటల్ని దొరకబుచ్చుకుని అదే తీరులో చెప్పాలి..."

"ఆహా... భలే పరీక్షండీ. మరైతే ఇక మొదలెట్టండి..."

గురువుగారు లోపలికి వెళ్లి ఓ తెల్ల చొక్కా వేసుకుని వచ్చారు. దాని చేతులు కొంత వరకు మడత పెట్టారు. ఆపై ఓ మైకు పైకెత్తి పట్టుకున్నారు. రెండో చేత్తో ఆ మైక్ మూతి మీద 'టప్... టప్...' అంటూ కొట్టారు. మొహం ఆముదం తాగినట్టు పెట్టారు. నవ్వో, ఏడుపో తెలియకుండా మొహం పెట్టారు. ఆపై మొదలు పెట్టారు...


"ఇక్కడకు వచ్చిన ప్రతి చెల్లెమ్మకీ, ప్రతి అక్కయ్యకీ, ప్రతి అవ్వకి, ప్రతి తాతకీ, ప్రతి స్నేహితుడికీ... చేతులెత్తి నమస్కారం పెడతా ఉన్నా. ఈ రోజు చరిత్రలో సువర్ణ అక్షరాలతో రాయదగిన సుదినం. పేదవాడి కోసం, పేదవాడి సంక్షేమం కోసం నేను పాటుపడుతున్న సంగతి మీకు తెలిసిందే. అందుకోసం నేను పేదవాడి శత్రువులతో అనుక్షణం పోరాటం చేస్తన్నా. ఆ శత్రువులు ఎలాంటి వారయ్యా అంటే... వాళ్లు పెదవాడికి ఇళ్ల స్థలాలు ఇవ్వొద్దని అడ్డుకుంటారు. పేదవాడికి ఇల్లు కట్టించొద్దని ఆపుతుంటారు. అలాంటిది ఇవాళ వాళ్లందరితో పోరాడి మీ కోసం ఇల్లు కాదు... ఏకంగా ఊళ్లకు ఊళ్లే కట్టడానికి నిర్ణయించుకున్నా".

గురువుగారు ఆపి చూసేసరికి శిష్యుడు కింద పడి పొట్టపట్టుకుని తెగ నవ్వుతూ దొర్లుతున్నాడు.

"అ...హ...హ...హా! అదరగొట్టేశారు గురూగారూ! మీలో ఓ మిమిక్రీ ఆర్టిస్టు కూడా ఉన్నట్టు ఇప్పుడే తెలిసిందండి. ఎంత బాగా అనుకరించారండీ బాబూ... ఆ చేతులూపడాలూ, ఆ మొహం పెట్టడాలూ, ఆ హావభావాలూ... అబ్బో... చూస్తుంటే నవ్వాగలేదంటే నమ్మండి..." అన్నాడు నవ్వుతూనే.

"అది సరేరా. మరి ఈ నేత ఎవరో కనుక్కున్నావా?"

"ఇంకెవరండి బాబూ... మా అధినేతండి. ఆయన ప్రసంగాన్ని అచ్చం అలాగే దించేశారండీ బాబూ..."




"బాగానే పోల్చుకున్నావులే కానీ... అక్కడాగరా. ఇప్పుడు నువ్వు అచ్చం ఆయనలాగే మాట్లాడుతూ ఆయన మాటల వెనుక మతలబులేంటో, ఆయన అంతరంగంలో మాయేంటో... ఆయన మాటల్లోనే చెప్పాలి" అంటూ గురువుగారు మైకు శిష్యుడి చేతికిచ్చారు.

శిష్యుడు వెంటనే తన చొక్కా విప్పేసి, తెల్ల చొక్కా వేసుకుని చేతులు మడత పెట్టుకుని సిద్ధమైపోయాడు.

కసాయి వాడు మేక తల నరికేటప్పుడు కత్తి ఎలా ఊపుతాడో అలా చేతులు పైనుంచి కిందకి ఊపుతూ మొదలు పెట్టాడు.

"ఇక్కడకి వచ్చిన ప్రతి గొర్రెకి, ప్రతి మేకకి, ప్రతి అమాయకుడికి, ప్రతి వెర్రిబాగులోడికి, ప్రతి దద్దమ్మకి, ప్రతి తెలివితక్కువ వాడికి చేతులెత్తి మొక్కుతా ఉన్నా. ఈ రోజు నా నీచ రాజకీయ చరిత్రలోనే మర్చిపోలేని రోజు. ఎందుకంటే పేదల కోసమని చెప్పి, పేదల పేరు చెప్పి, వాళ్లకి ఇల్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టిస్తానని చెప్పి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పనంగా, అలవోకగా... పైకి ఏమాత్రం ఎవరికీ ఏ అనుమానం రాకుండా మా పార్టీ వాళ్లు, మా బంధువులు, మా అనుచరులు, మా పల్లకీ మోసేవాళ్లు అందరికీ లబ్ది చేకూర్చడానికి ప్రారంభోత్సవం చేసిన రోజు. ఇందుకోసం నేను పేదల మిత్రులతో ఎంత పోరాటం చేశానో తెలియదు. నిజాలు నిర్భయంగా చెప్పే వారినీ, నేను చేసే ప్రతి పనిలోను లోపాయికారీగా ఉండే ప్రతి నీచ కుతంత్రాన్ని ఎండగట్టేవారినీ ఎదుర్కొని ఈ పథకం మొదలు పెట్టాను. ప్రతి చోట మీ కోసం భూములు సేకరిస్తామని ముందుగానే మా అనుచరులకి, నా అడుగుజాడల్లో నడిచే వాళ్లకి ఉప్పందించడంతో వాళ్లంతా ఎక్కడికక్కడ ఖాళీ స్థలాలను, చెరువులను అతి చౌకగా కొనుగోలు చేశారు. ఆ తర్వాత అవే భూములని ప్రభుత్వానికి భారీ ధరలకి అమ్మేసి కోట్లాది రూపాయలను జేబులో వేసుకున్నారు. వాళ్లకి చెల్లించిన ఆ డబ్బంతా మీ ప్రజాధనమే. మీరు చెమటోడ్చి కష్టపడుతూ, నేను వేసిన నానా చెత్త పన్నుల రూపంలోను, సెస్సుల రూపంలోను, ఛార్జీల రూపంలోను, ధరవరల రూపంలోను, సర్దుబాటు బిల్లుల రూపంలోను మీరంతా కట్టిన సొమ్ములేనని మీరు ఎప్పటికీ తెలుసుకోలేరు. ఆ భూముల్లో పేదల కోసం ఇళ్లు కట్టే కాంట్రాక్టును కూడా మా పార్టీ నేతలకి, వాళ్ల బంధువులకి, వాళ్ల అనుచరులకి బినామీ పేరు మీదనే కేటాయించాను. మళ్లీ ఆ రూపంలో కూడా వాళ్లు పెట్టిన భారీ బిల్లుల్ని చూసీచూడకుండా మంజూరు చేయించేశాను. అంటే ఆ విధంగా కూడా మళ్లీ మీ ధనమే వాళ్ల జేబుల్లోకి చేరింది. అందుకే ఈనాడు చిన్నవర్షానికే ఆ కాలనీలన్నీ జలమయమైపోయాయని మీరు తెలుసుకోలేరు. ఇలా మిమ్మల్నినిలువునా దోచుకోడానికి మీరు ఇచ్చిన అధికారమే కారణం. అందుకే మీకు పేరుపేరునా వందనాలు సమర్పించుకుంటున్నా..."

శిష్యుడి అభినయానికి గురువుగారు చప్పట్లు కొట్టారు.

"సెభాష్ రా. మీ అధినేత నీచ అంతరంగాన్ని బాగా బయటపెట్టావు. ఇప్పుడు ఇది విను మరి..." అంటూ గురువుగారు మళ్లీ తెల్ల చొక్కా వేసుకుని చేతులు మడత పెట్టారు.

"ఓ అమ్మ, ఓ అక్క, ఓ అవ్వ, ఓ తాత... మీకు తెలుసు, మీ ముందుకు ఇప్పుడొక దత్తపుత్రుడు వచ్చాడు. ఓ లారీ ఎక్కాడు. ఆవేశంతో ఊగిపోతున్నాడు. ఏంటేంటో చెబుతున్నాడు. మీసం మెలేస్తున్నాడు. చొక్కాలు ఊడదీస్తానంటున్నాడు. పంచెలూడదీయించి పరిగెత్తిస్తానంటున్నాడు. అతడి లాగా నేను చేయలేను. మీ గ్రామంలో నేను నియమించిన వాలంటీర్లను తప్పు పడుతున్నాడు. పొద్దున్నే లేచి మీ ఇంటి తలుపు తట్టి, మిమ్మల్ని చిరునవ్వుతో పలకరించి, మీ యోగక్షేమాలు కనుక్కుని, మీకు పింఛను అందుతుందో లేదో, మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకునే వాళ్లని ఏదేదో అంటున్నాడు. మీకు మీటలు నొక్కి నే....రు...గా డబ్బులు మీ కాతాల్లో పడేలా చేస్తుంటే అతడు సహించలేకపోతున్నాడు. కాబట్టి అతడి అబద్ధాలను నమ్మకండి..."

గురువుగారు చెబుతుండగానే శిష్యుడు వచ్చి మైకు తీసుకుని అభినయం మొదలుపెట్టాడు.

"ఓ వెర్రి, ఓ గొర్రి, ఓ మేక, ఓ ముసలి ఓటరూ... మీకు తెలుసు, మీ ముందుకొక నాయకుడు వచ్చాడు. అతడు నా నీచ ఆలోచనలన్నింటినీ ఔపోసన పట్టినట్టు పసిగట్టేశాడు. ఓ వాహనం ఎక్కి ఊరూరా తిరుగుతూ నిజాలు చెప్పేస్తున్నాడు. ఏమీ తెలియని అమాయకపు గొర్రెల్లాంటి మిమ్మల్ని చైతన్య వంతుల్ని చేసేస్తున్నాడు. నిజాయితీగా నిజాలు చెబుతున్నాడు కాబట్టే ఆవేశంతో ఊగిపోతున్నాడు. అదే నా భయం. అందుకనే అతడు చెబుతున్న విషయాల గురించి కాకుండా, అతడి వ్యక్తిగత జీవితం గురించి నేను బురద జల్లుతా ఉన్నా. నేనెందుకు వాలంటీర్లను నియమించానో అతడికి ఎలా తెలిసిందో తెలిసిపోయింది. ప్రతి ఊళ్లోను, ప్రతి వీధిలోను నాకంటూ ఓ అనుచరుడు ఉండేలా నేను ఏర్పాటు చేసుకున్న గూఢచారి వ్యవస్థ ఇది. పైగా వాళ్లకి ఇచ్చేది కూడా ప్రభుత్వ ధనమే. అంటే మీ ప్రజాధనమే. అంటే మీ సొమ్ముతో మీమీదే నేను ఈ వాలంటీర్లతో నిఘా పెట్టానన్న విషయం మీకు తెలియదు. పైకి వాళ్లు మిమ్మల్ని చిరునవ్వుతో పలకరిస్తున్నట్టు కనిపిస్తారు కానీ, మిమ్మల్ని మాటల్లో పెట్టి మీ వివరాలన్నీ సేకరిస్తారు. మీరు ఏ పార్టీ మద్దతు దారులో, మీరు ఎవరికి ఓటు వేయబోతున్నారో, మీరు నా నీచ నిజస్వరూపాన్ని ఎంత వరకు తెలుసుకున్నారో, మీలో నా పరిపాలన పట్ల, నా ప్రభుత్వం పనితీరు పట్ల ఎంత వరకు అసంతృప్తి ఉందో పసిగడతారు. ఏ మాత్రం అనుమానం వచ్చినా మీ పేర్లను ప్రభుత్వ పథకాల లబ్దిదారుల జాబితా నుంచి తొలగిస్తారు. మీరెవరైనా ప్రతిపక్ష నేత సభలకు వెళ్లినా ఆ సంగతి నాకు ఉప్పందిస్తారు. దాంతో నేను అధికారులను ఉసిగొలిపి, ఏవేవో పిచ్చి నిబంధనలు చూపించి మీ ఇంటినో, దుకాణాన్నో కూలగొట్టించి పగ తీర్చుకుంటా. లేదా నేనిప్పటికే గులాములుగా చేసుకున్న పోలీసులను పంపించి మీమీద ఎక్కడా కనిపించని సెక్షన్ల పేరిట తప్పుడు కేసులు బనాయిస్తా. దాంతో మీరు పీక్కోలేక, లాక్కోలేక నానా పాట్లూ పడతారు. ఇంకా కావాలంటే నేను ప్రతి ఊళ్లోనూ పెంపుడు కుక్కల్లాగా పెంచి పోషిస్తున్న రౌడీలను, గూండాలను మీ మీదకు పంపి భయభ్రాంతుల్ని చేస్తా. ఇదిగో... ఇవన్నీ ఆ జననాయకుడు అరటిపండు వొలిచి నోట్లో పెట్టినంత సులువుగా మీకు వివరించేస్తున్నాడు. ఇక నేను మీటలు నొక్కి మీ కాతాల్లోకి నే....రు...గా పంపిస్తున్న డబ్బు గురించి కూడా అతడు కూపీలాగి చెబుతున్నాడు. నేను ఇసుకని, గనులని, మద్యమని, రేషన్ బియ్యమని, గంజాయని... ఇలా రకరకాలుగా రాష్ట్రం మొత్తాన్ని దోచుకుంటున్న లక్షల కోట్లాది రూపాయల సొమ్ములో ఏదో కొంత ముష్టి వేసినట్టు మీకు నే...రు...గా... వేస్తున్నానని లెక్కలు చెప్పేస్తున్నాడు. మీ నుంచి వంద రూపాయలు దోచుకుని మీకు ఒక పైసా పడేస్తున్నానని మీకు వివరించి మిమ్మల్ని తెలివైన వాళ్లని చేస్తున్నాడు. అదే నాకు బెంగ. ఓ పక్క ఎన్నికలు వచ్చేస్తున్నాయి. ఈ సమయంలో మీరేమాత్రం తెలివి మీరినా నన్ను మళ్లీ ఎన్నుకోరు. అప్పుడు నా అక్రమ సంపాదన ఏం కావాలి? అందుచేత ఓ గొర్రె, ఓ మేక, ఓ వెర్రి... మీరిలాగే తెలివితక్కువ, అమాయక, వెర్రిబాగుల, బుద్ధిమాలిన జనంలాగా శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా. మళ్లీ నన్నే ఎన్నుకుని మరోసారి మోసపోవాలని మిమ్మల్ని చేతులెత్తి మొక్కుతున్నా..." అంటూ శిష్యుడు ముగించాడు.

గురువుగారు ఆనందంగా వచ్చి శిష్యుడికి శాలువా కప్పారు.

"నీకు నేను చెప్పిన రాజకీయ పాఠాలు బాగా వంటబట్టాయిరా. ఇక నీ సందేహం తీరినట్టేనా?" అన్నారు గురువుగారు.

శిష్యుడు ఓసారి బుర్రగోక్కుని, "సార్... మరో సందేహం వచ్చిందండి..." అన్నాడు.

"అఘోరించు..."

"మరి గురువుగారూ! జనం నిజంగానే చైతన్యవంతులైపోయి, మా అధినేత లాంటి నీచ నికృష్ట నేతల నిజస్వరూపాలు పసిగట్టేస్తే ఎలాగండీ?"

"ఒరేయ్... నిజంగా ఆరోజే వస్తే అంతటి సుదినం మరొకటి ఉండదురా. అది ప్రజాస్వామ్య చరిత్రలోనే సువర్ణాక్షరాలతో రాయదగిన మంచి అధ్యాయమవుతుందిరా. అదేంటో నీకు అర్థం కాదుకానీ, ఇవాల్టికి పోయిరా".

**Source : Janasena Asthra**

# గ్రామ గ్రామాన జనసేన పార్టీ జెండా ఎగరేస్తాం : బొర్రా



**సత్తెనపల్లి (జనస్వరం) :** రాజుపాలెం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు, తోట నర్సయ్య, ఆహ్వానం మేరకు మొక్కపాడు గ్రామంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు చేతుల మీదుగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు ఇంటింటికి పవనన్న బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కపాడు గ్రామ జనసైనికులు జనసేన పార్టీ నాయకులకు, అప్పారావుకి ఘనంగా స్వాగతం పలికారు. మొదటిగా గ్రామంలో ఇంటింటికి పవనన్న బాట కార్యక్రమాన్ని నిర్వహించి, తరువాత జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం బొర్రా వెంకట్ అప్పారావు మాట్లాడుతూ రాబోయేది జనసేన ప్రభుత్వం అని, జనసేన పార్టీ రోజురోజుకీ బలపడుతుందని, అందుకు గ్రామ గ్రామాన ఎగురుతున్న జనసేన పార్టీ జెండాలు నిదర్శనమని తెలియజేశారు. త్వరలో పవన్ కళ్యాణ్ ప్రారంభించబోయే 3వ దశ వారాహి యాత్రతో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు సంభవిస్తాయని, గత రెండు రోజుల నుండి జగనన్న కాలనీలను సందర్శించారని, రాబోయే జనసేన ప్రభుత్వం ద్వారా ప్రజారంజక పరిపాలన అందిస్తామని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన రాజుపాలెం మండల నాయకులను, మొక్కపాడు గ్రామ నాయకులను జనసైనికులను అభినందించారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు అండగా ఉండి జనసేన పార్టీ అభివృద్ధి కృషి చేయాలని తెలియజేశారు. జనసేన పార్టీలో మొక్కపాడు గ్రామంలో జనసేన పార్టీలోకి చేరినట్లు తెలిపారు. అదేవిధంగా, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం, కిట్లు కూడా బొర్రా వెంకట అప్పారావు చేతుల మీదగా మండల అధ్యక్షుడు, చేతుల మీదుగా పంపిణీ చేశారు. నాలుగు మండలాల అధ్యక్షులు తోట నర్సయ్య, రాజుపాలెం మండల అధ్యక్షులు, ముప్పాల మండల అధ్యక్షులు సిరిగిరి పవన్, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు, నాగేశ్వర రావు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి ఏడవ కౌన్సిలర్ రంగశెట్టి సుమన్, జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ నెంబర్ బత్తుల కేశవ, సత్తెనపల్లి నియోజకవర్గ వీర మహిళ, నామాల పుష్పలత, రాజుపాలెం మండల ప్రధాన కార్యదర్శి, కేదారి రమేష్, రాజుపాలెం ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సంయుక్త కార్యదర్శు, గలబా నాగేశ్వరావు. పసుపులేటి వెంకటేశ్వర్లు, పర్మి శ్రీనివాసరావు, మొక్కపాడు గ్రామ అధ్యక్షులు, పోకల శ్రీను, రాజుపాలెం గ్రామ అధ్యక్షులు కోటేశ్వర, అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ, బీరవెల్లిపాయి, గ్రామ అధ్యక్షులు గరట వెంకట శివ, అంచుల వారి పాలెం ఉపాధ్యక్షులు. కోటేశ్వరరావు, గోపి, జనసైనికులు జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, సత్తెనపల్లి వార్డు కౌన్సిలర్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు, నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మండల కమిటీ వారు, గ్రామ కమిటీ వారు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**సర్వేపల్లి (జనస్వరం) :** వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలో ఉన్న షాదీ మందిర్ నందు సోమవారం నెల్లూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్ సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న జనసైనికులకు, జనసేన నాయకులకి లీగల్ సెల్ మీద అవగాహన కల్పించారు. కొన్ని సూచనలను సలహాలను ఇచ్చారు. అదేవిధంగా అధికార పార్టీ నాయకుల బెదిరింపులు కావచ్చు, అక్రమ కేసులు కావచ్చు, గ్రామాల్లో ఉన్న సమస్యలు కావచ్చు, చట్టపరమైన న్యాయబద్ధమైన విషయాలపై అవగాహన కల్పిస్తూ జనసేన సైనికులలో ఒక కొత్త నూతన ఉత్సాహాన్ని తీసుకువచ్చే విధంగా కార్యచరణ, ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అధికార పార్టీ నాయకుల ఎత్తుగడ్డలకి ఏవిధంగా దీటుగా ఎదుర్కోవాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. జనసైనికులకు, జనసేన పార్టీ నాయకులకు మద్దతుగా లీగల సెల్ ఉంటుందని, జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందనీ, ఏ ఒక్కరు కూడా భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పినిశెట్టి మల్లికార్జున్, రహీం, ఖాజా, శ్రీహరీ, అక్బర్, అశోక్, సంజు రాకేష్, వంశీ, సాయి, జాన్, కార్తీక్, శ్రీను, కిరణ్, దినేష్, చందు, రియాజ్, గోవర్ధన్, హరి, కళ్యాణ్, పవన్, ప్రసాద్, అశోక్, మదన్, గురవయ్య, సురేష్, హరీష్, పండు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ జనసేనలో చేరికలు



**విజయవాడ (జనస్వరం) :** విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ సమక్షంలో తిరునగరి ప్రకాష్ కుమార్, 10 మంది పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు, పవన్ కళ్యాణ్ సిద్ధాంత భావజాలానికి, రాబోయే రోజుల్లో రాష్ట్ర దశాదిశా నిర్దేశించే విధంగా పోరాటం చేస్తున్న విధానానికి ఆకర్షితులై పార్టీలో పశ్చిమాన పెద్ద ఎత్తున చేరుతున్నారని మహేష్ తెలియజేశారు. తిరునగరి ప్రకాష్ కుమార్‌తో పాటు పదిమందికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొందర్లోనే వీరందరికీ పదవి బాధ్యతలు ఇస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించామని రెండవ షెడ్యూల్ కొండ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి కొండ ప్రాంత సమస్యలు పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని తొందర్లోనే షెడ్యూల్ కూడా ప్రకటిస్తామని తెలియజేశారు. పార్టీలో తిరునగరి ప్రకాష్ కుమార్‌తో పాటు కణిత. శివ సాయి విశ్వనాథ్, ఇందు, శివ సాయికిరణ్, సత్య రెడ్డి, శేఖర్, లీలాధర్, హేమంత్, ప్రకాష్‌లు చేరారు. కార్యక్రమంలో 42వ డివిజన్ అధ్యక్షులు తిరపతి అనూష ఎంసీపీ, పిల్లా. రవికుమార్, హుస్సేన్ సాబీంకర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో

## క్రియాశీలక సభ్యత్వం పంపిణీ

**పాలకొండ (జనస్వరం) :** నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో బల్లంకి వీధిలో జనసేన పార్టీ క్రియాశీలక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఎంత పెద్ద మనసుతో జనసైనికులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ క్రియాశీలక బీమా పథకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గర్భాన సత్తిబాబు అన్నారు. అలాగే క్రియాశీలక సభ్యులు ఉద్దేశించి మాట్లాడిన ఆయన పవన్ కళ్యాణ్‌కి ప్రజలకు మధ్య వారధిగా క్రియాశీలక సభ్యులు పనిచేయాలన్నారు. ఒకక్క క్రియాశీలక సభ్యులు 10 మందిని ప్రభావితం చేయాలని అన్నారు. పవన్ కళ్యాణ్ తమ జనసైనికులకు అండగా నిలవాలని 5 లక్షల రూపాయలు పథకాన్ని ఏర్పాటు చేశారని, దేశ చరిత్రలో ఏ నాయకుడు కార్యకర్తల కోసం ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని గర్భాన సత్తిబాబు అన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తి సీఎం అయితే అది సాధ్యమని గర్భాన సత్తిబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.



## పెందుర్తిలో జనసేన జెండా ఎగరవేయడం ఖాయం



**పరవాడ (జనస్వరం) :** ఇటీవల జనసేన పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును పరవాడ మండలం పరవాడ వెన్నెల పాలెం తానం గ్రామాలకు చెందిన జనసైనికులు పెందుర్తి జనసేన నాయకురాలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీలో తాను చేరినప్పటి నుండి పెందుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి జనసైనికులు వందలాదిగా వచ్చి తనను కలవడం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం అనిపిస్తుందన్నారు. తాను జనసేన పార్టీలో చేరిన రోజు నుండి ఒక జనసైనికుడిగా మారిపోయానని భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి జనసైనికుడు, వీర మహిళా శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గొన్న రమాదేవి మాట్లాడుతూ గ్రామ గ్రామాన జనసేన కార్యకర్తలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు వారిని నడిపించే నాయకుడు లేక అయోమయ స్థితిలో ఉండిపోయారని ఇప్పుడు పంచకర్ల రమేష్ బాబు చేరికతో జనసేన పార్టీ శ్రేణులలో ఒక కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా జనసైనికులను ఆయనకు పరిచయం చేశారు

# నారీస్వరం

## మార్పు కోసం జనసేన

ఇల్లెమో దూరం అసలే చీకటి గాఢాంధకారం, చేతిలో దీపం లేదు కానీ గుండెలు నిండా ధైర్యం ఉంది అంటూ తాను గొంతు ఎత్తితే ఒక దేశపు జెండాకు ఉన్నంత పొగరు ఉందని చేగువేరా ఆదర్శంగా సమాజంలో పెరిగిపోతున్న అసమానతలు, దిగజారిపోతున్న ప్రజా స్వామ్య విలువలు చూసి విసుగెత్తి మండే గుండెల పోరాట స్ఫూర్తితో ప్రశ్నించేతత్వాన్ని యువతలో, సమాజంలోమార్పే సంకల్పంగా మొదలైంది ఒక మహా యజ్ఞం “జనసేన” పార్టీ.

25 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఆలోచనల సమాహారంతో, సిద్ధాంతాలతో రాజకీయం చేయడం కోసం ఉద్భవించింది. ఊహల జగతిలో విహరించే యువతను జాగృతం చేసి వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలపై, లోపాలను ప్రశ్నించే దిశగా ఒక జ్వాల యువత గుండెల్లో ప్రజ్వరిల్లేలా చేసింది.

మనుషుల్ని విభజించే ఇనుప తెరల్ని త్రుంచి వేసి, దళిత జీవుల మొరల్ని అధికార పీఠాలకు వినిపించేలా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ తరగని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ, నిరుపేదల ఆశా కిరణంలా, సమస్య అనగానే గుర్తొచ్చే వేదికగా నిలిచింది.

సముద్రం ఒకరి కాలి కింద కూర్చోదు ,పర్వతం ఒకడికి వంగి సలాం చేయదు అని గుంటూరు శేషేంద్ర శర్మ గారు చెప్పినట్లు 9 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడి రాజకీయ చదరంగంలో ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తే వాటి మార్గాలను కూడా కనుగొనలేము.

ఓటు అనే బోటు మీద పయనిస్తున్న ప్రజాస్వామ్యం నోటు అనే తుఫాను ధాటికి సంద్రంలో మునిగిపోతున్న నేటి రాజకీయ వ్యవస్థలో నిస్వార్థ రాజకీయం, జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేస్తూ రాజకీయాల్లో సామాన్యుడి భాగస్వామ్యం అని నిరూపించి సిద్ధాంత ఆయు ధాలుగా అవినీతి రాజకీయ వ్యవస్థపై అలుపెరగని పోరాటం చేస్తోంది.

కన్నీటితో ఇరుక్కున్న మానవ సమాజాల మధ్య కులాలను కలిపే ఆలోచనా విధానంతో వెయ్యి జ్యోతుల్ని భుజం తడుతూ కదిలించిన గాలి కెరటంలా రెపరెపలాడుతున్న జాతీయ జెండా స్ఫూర్తితో జాతీయ వాద భావనలను అణువణువున నింపుకుంటూ వేల గొంతుకలతో కలిసి చిరు ఆశాదీపమై నిండు కలల జగత్తును మేల్కొల్పుతుంది.

అవినీతి తిమింగలాల విహారం చేస్తున్న సముద్రమనే నా దేశంలో జీవితమనే విశాల జైలులో బెడీలతో బంధించి ఉన్న హస్తాన్ని తెంచుకొని తరతరాలుగా బానిసత్వ సంకెళ్ళతో బందీగా ఉన్న ప్రజాస్వామిక వ్యవస్థను, సామాజిక పరిస్థితులను విముక్తి చేయడానికి నలుదిక్కులా ముసిరి విసిరే నవ యువ పవనాలతో పోరాడుతోంది గొంతెత్తి కేకలు వేస్తూ భావితరాల భవిష్యత్తు కోసం పూల బాట.

దశాబ్దాలుగా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న నాయకుల మధ్య తనకంటూ ప్రత్యేకమైన స్థానం దక్కించుకుని, ప్రత్యర్థుల కుట్రలు, కుతంత్రాలతో వారు చేస్తున్న రాజకీయాలను ఎదుర్కొంటూ, కొంత మందికి కొమ్ము కాస్తున్న మీడియా వ్యవస్థను ఎదిరించి తన జనసైనికులే మీడియా గా మారి జనసేవ ధ్యేయంగా, ప్రజా క్షేత్రంలో ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతు జనసేన ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టాలని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే స్థానం దక్కించుకుని రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తు పోరాడుతుంది.. పోరాడుతూనే ఉంటుంది..

– నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

# వైసీపీ హయాంలో సాగునీటి రంగానికి తీవ్ర అన్యాయం

సిద్ధం

**ఇరిగేషన్ మంత్రికి రైతుల కష్టాలు పట్టవు**

వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క ఏడాది కూడా కాలువలను మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. ప్రతి రోజు ప్రెస్ కాన్ఫరెన్సులు పెట్టి నీటిపారుదల శాఖ మంత్రి రైతుల పడుతున్న ఇబ్బందులు గురించి తప్ప మిగతావన్ని మాట్లాడతారు. కృష్ణా పశ్చిమ డెల్టా కింద 5.72 లక్షల ఎకరాలు సాగవుతోంది. ఈ డెల్టాలో ప్రధాన కాలువలైన దుగ్గిరాల లాకులు శిధిలావస్థకు చేరాయి. గేట్లు తుప్పుపట్టడంతో తాళ్లతో కట్టేశారు. కొమ్మమూరు కాలువ అధ్వాన్నంగా తయారయింది. గేట్లు తుప్పు పట్టి పాడైపోయాయి. గేట్లు మూసేసినా లీకేజీల ద్వారా నీళ్లు బయటకు వస్తున్నాయి. దీంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. అత్యవసరం అయితే తాత్కాలిక మరమ్మతులు తప్ప శాశ్వత మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులేవి. రాకపోవడంతో నీటి తీరువా నిధులతోనే అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలో రూ.21 కోట్ల విలువైన పనులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే నీటి తీరువా సొమ్ము రూ.7 కోట్లు మాత్రమే వసూలైంది. ఇంకా రూ.12 కోట్ల వరకు వసూలు కావాల్సి ఉంది. అది వసూలు చేసుకొని మరమ్మతులు చేసుకోవాలని ప్రభుత్వం షరతు విధించడం దుర్మార్గం. అకాల వర్షాలు, ప్రకృతి విపత్తులతో రైతులు తీవ్రంగా నష్టపోయి ఉన్నారు. వాళ్ల నుంచి తీరువా సొమ్ము వస్తేనే మరమ్మతులు చేసుకోవాలని తీసుకుంటారు.

**చెప్పడం సరికాదు. పంట నష్టంతో పాటు ప్రాణనష్టం జరిగితే ఎవరు. బాధ్యత..**

**తెనాలి నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి**

తెనాలి నియోజకవర్గంలోని ప్రధాన పంట కాలువల పరిస్థితి ఇలానే ఉంది. గుర్రపు డెక్క, పూడిక సకాలంలో తీయడం లేదు. ఖాజీపేట నుంచి వచ్చిన కొంతమంది రైతులు నన్ను కలిసి ఇదే విషయాన్ని ప్రస్తవించారు. ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో రైతులే రూ.1.30 లక్షలు పోగు చేసి కాలువ మరమ్మతులు చేపట్టారు. నందివెలుగు, కొల్లిపర మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది.

రైతులు చిన్న చిన్న గ్రూపులుగా విడిపోయి వాళ్ల కష్టార్జితంతో కాలువలను బాగు చేసుకుంటున్నారు. రైతు ప్రభుత్వం తమది అని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం కాలువలకు తాత్కా లిక మరమ్మతులు తప్ప శాశ్వత మరమ్మతులు ఎందుకు చేయడం లేదు? నీటి తీరువా నిధులతోనే అధికారులు మరమ్మతు పనులు చేపడుతున్నారు తప్ప ప్రభుత్వం నుంచి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదు? ఏటా కాలువలకు నీళ్లు విడుదల చేస్తారు. దీనికి ముందే కాలువలను, షటర్లను సిద్ధం చేయాల్సి ఉంటుంది. కానీ నీరు విడుదల చేసాక టెండర్లు పిలవడం లో అంతర్యమేంటి? అని ప్రశ్నించారు.

**వైసీపీ ప్రజాప్రతినిధులు కృషి చేసి ఉంటే తెనాలి జిల్లా సాకారమయ్యేది.**

జిల్లాల పునర్విభజనలో అన్ని అర్హతలు ఉండి కూడా తెనాలి జిల్లాగా అవతరించలేకపోయింది. దశాబ్దాలుగా తెనాలి జిల్లా కావాలనే పోరాటానికి ప్రజా ప్రతినిధులు అండగా నిలబడి ఉంటే కల సాకారమయ్యేది. ఎంతో ఘన చరిత్రతో పాటు వర్తక, వాణిజ్య, వైద్య, విద్యా రంగాలకు నిలయంగా భాసిల్లుతోన్న తెనాలికి అన్ని రకాలుగా మేలు జరిగేది.

**చరిత్ర కలిగిన తాలూకా పాఠశాలకు పూర్వవైభవం తీసుకొస్తాం**

తెనాలిలో 125 ఏళ్ల చరిత్ర కలిగిన తాలూకా ఉన్నత పాఠశాల మూతపడటం దురదృష్టకరం. గతంతో తెనాలి చుట్టూ ప్రక్కల 60 గ్రామాల నుంచి విద్యార్ధులు ఇక్కడికి వచ్చి విద్యనభ్యసించేవారు. ఎంతో మంది ప్రముఖులు, మేధావులను సమాజానికి అందించిన ఈ పాఠశాల.. మరెందరినో ఎన్నో రంగాల్లో ఉత్తములుగా తీర్చిదిద్దింది. ప్రముఖ నటులు, స్వర్గీయ కృష్ణ ఇక్కడే చదివారు.

ఇంతటి ఘన చరిత్ర కలిగిన పాఠశాల పాలకుల నిర్లక్ష్యంతో మూతపడే స్థితికి తీసుకొచ్చారు. విద్యా వ్యవస్థలో సంస్కరణల పేరుతో ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వంలో విలీనం చేసి పాఠశాల భూములు కొట్టేయాలనే ప్రయత్నంతో వైసీపీ నాయకులు ఈ పన్నాగం పన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నాసిచింగ్ స్టాఫ్ నియామకాలు చేపట్టకపోవడంతో క్రమంగా పాఠశాలలో విద్యార్ధుల సంఖ్య తగ్గిపోయింది. దీనిని అదునుగా తీసుకొని పాఠశాలను మూసేశారు.

**ప్రజాప్రతినిధులకు బాధ్యత లేదా?**

దాతలు ఎంతో దూరదృష్టితో ఆలోచించి ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఎయిడెడ్ కళాశాల సంస్కరణలో పేరుతో ప్రభుత్వం మూసేస్తే ఇక్కడ ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదు? వారికి బాధ్యత లేదా? రాజకీయాలకు అతీతంగా దీనిపై మాట్లాడకపోతే తెనాలికి వైభవం తీసుకొచ్చిన ఈ పాఠశాల జ్ఞాపకంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. పాఠశాల మరలా తెరిచేలా జనసేన పార్టీ కృషి చేస్తుంది. ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే పాఠశాలకు పూర్వవైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తామ”ని హామీ ఇచ్చారు.

# వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

కనబడని పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రతి అంశంలో ప్రజల పక్షాన నిలబడుతూ ముందుకు వెళ్తున్నారు. ఇతర పార్టీలకు భిన్నంగా అవకాశవాద రాజకీయాలకు దూరంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తున్నారు.

**అజెండా ప్రకారమే దుష్ప్రచారం..**

ఐదేళ్లుగా ఒక అజెండా ప్రకారం పవన్ కళ్యాణ్ మీద రకరకాల దుష్ప్రచారాలు చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉండి ఇలాంటి ఆలోచనలు. చేయడం దుర్మార్గం. గత ఎన్నికల్లో ప్రజలు నిండు మనసుతో ఆలోచించి వైసీపీకి 151 సీట్లతో భారీ మెజారిటీ కట్టబెట్టిన సమయంలో బాధ్యతగల రాజకీయ పార్టీగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామన్న సందేశాన్ని పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చారు. జనసేన పార్టీ ఎన్నికల కోసం వచ్చిన పార్టీ కాదు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం వచ్చిన పార్టీ. నిరంతరం ప్రజలకు మెరుగైన పరిపాలన అందేలా ప్రయత్నం చేస్తూ ముందుకు వెళ్తాం. అందులో భాగంగా విశాఖలో భవన నిర్మాణ కార్మికుల కోసం బలంగా నిలబడి ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశాం. ప్రభుత్వంలో మార్పు వచ్చేలా అన్ని వేదికల మీద మాట్లాడాం. తర్వాత అనేక కార్యక్రమాలు చేపట్టాం. రైతుల పక్షాన నిలబడ్డాం. ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతులకు ఆర్థిక సాయం అందించాం. దేశంలో ఏ రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ మాదిరి రైతుల కోసం నిలబడలేదు. కేవలం ఆర్థిక సాయంతో సరిపెట్టకుండా వారి కుటుంబాల్లో చిన్నారుల చదువులు, భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ఏర్పాటు చేశారు.

**సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం**

వారాహి విజయ యాత్ర రెండు విడతలు దిగ్విజయంగా పూర్తి చేశాం. మొదటి విడత తూర్పు, రెండో విడత పశ్చిమ గోదావరి జిల్లాల్లో అనేక నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రజా సమస్యలు అనేకం మన దగ్గరకు వచ్చాయి. పవన్ కళ్యాణ్ సమస్యను గుర్తించడంతో వాటి పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేశారు. మేధావులు, నిపుణులతో మాట్లాడిన అనంతరం సమస్య మూలాలు, వాటి పరిష్కారాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా బలంగా తీసుకెళ్తున్నారు. ఎన్నికలకు ఆరు నెలలే సమయం ఉంది. పార్టీ అందుకు సిద్ధమవుతోంది. ఈ ఎన్నికల్లో బలమైన అడుగు వేసి ప్రజలకు అండగా నిలబడదాం. ఈ ప్రస్థానంలో అనేక ఇబ్బందులు ఉంటాయి. వీర మహిళలు చేసే అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అడ్డుకుంటూనే ఉంది. అయినా వారు వెనకడుగు వేయకుండా పోరాడారు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి వాడుకుంటుందో మనం మార్పు. కోసం నిలబడుతున్నాం. మీరంతా ప్రతి అడుగు పార్టీ కోసం వేయండి. పార్టీలో ఏ ఒక్క కార్యకర్తకు నాయకుల వల్ల ఇబ్బంది అయ్యిందనే పరిస్థితి రాకూడదు. అంతా ఒకే జెండా కింద కలసికట్టుగా కార్యక్రమాలు చేయాలి. పవన్ కళ్యాణ్ విజన్ కోసం పొరపొచ్చాలు లేకుండా కలసి పని చేయండి.

**మూడో విడతలో వైసీపీ భూ దందాలపై పోరాటం**

మూడో విడత వారాహి విజయ యాత్ర విశాఖలో మొదలు కాబోతోంది. ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు జరిగే యాత్రలో బహిరంగ సభలతో పాటు క్షేత్ర స్థాయి పర్యటనలు ఉంటాయి. వైసీపీ నేతలు దౌర్జన్యంగా గుంజుకున్న ప్రజల ఆస్తులన్నింటినీ బయటకు తీసుకువద్దాం. విశాఖలో ఏ స్థాయి భూదందాలు జరిగాయో దేశం మొత్తం తెలిసేలా వారాహి యాత్ర నిర్వహిద్దాం. ఢిల్లీ పర్యటన ద్వారా ఎన్డీఏ మీటింగ్ కి ఆహ్వానించి ప్రధాని మోదీ, నడ్డా, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని ఏ విధంగా గౌరవించారో చూశాం. దేశానికి ఇటువంటి నాయకుడి అవసరం ఉందన్న నమ్మకం వారికి ఉంది. అందుకే పవన్ కళ్యాణ్ని ముందుకు తీసుకువచ్చి గౌరవించారు. ప్రతి సమావేశంలో మన ప్రాంతం కోసం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ బలంగా మాట్లాడారు. ఏ అంశంలోనూ రాజీ పడలేదు. కేంద్రంలోని పెద్దలు సైతం మీ అభిప్రాయాలు గౌరవిస్తామని చెప్పారు. పార్టీ ఏ కార్యక్రమం చేసినా ప్రజాహితం కోసమే చేస్తుంది. అదే విషయాన్ని ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.

**ఉత్తరాంధ్ర కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో**

షణ్ముఖ వ్యూహాన్ని అంతా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. యువతకి పది లక్షల ఆర్థిక సాయం అందచేస్తున్నామంటే దాని వెనుక ఉన్న అర్థాన్ని తెలుసుకోవాలి. ఈ కార్యక్రమం ద్వారా యువతకు వాళ్ల చేతుల్లో పని ఉండాలి.. తద్వారా పది మందికి ఉపాధి కల్పించే విధంగా ముందుకు వెళ్లాం. ఐదేళ్లలో ఒక్కో నియోజకవర్గం నుంచి 2500 మందిని వారంతట వారు వ్యాపారాలు చేసుకునే ఏర్పాటు చేస్తాం. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎకనామిక్ గ్రోత్ సెంటర్ ఏర్పాటయ్యే విధంగా కృషి చేస్తాం. ఉత్తరాంధ్ర కోసం ప్రత్యేక మేనిఫెస్టో ఏర్పాటు చేస్తాం. ఉత్తరాంధ్ర నుంచి వలసలు అరికడతాం. ఆ ప్రాంతంలోనే ఉపాధి కల్పించే విధంగా ముందుకు తీసుకువెళ్తాం. మత్స్యకారుల కోసం పోర్టులు, జెట్టీలు, హార్బర్లు తీసుకువచ్చి వారి అభివృద్ధికి కృషి చేస్తాం, నిజాయతీగా ముందుకు వెళ్తున్నాం కాబట్టి ప్రజల్లో తలెత్తుకు తిరగగలుగుతున్నాం. అలాగే ప్రతి ఒక్కరు ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం తెప్పించుకోండి. రాష్ట్రంలో అనేక చోట్ల ఓట్లు తొలగించారు. జనసైనికులు ఎక్కువగా ఉన్న చోట ఓట్లు తొలగిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు ఓటరు లిస్టు చెక్ చేసుకోండి. అందరికి ఓట్లు ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించండి, ఓట్ ఫర్ జనసేన.. మై ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన కార్యక్రమాన్ని ఖచ్చితంగా ముందుకు తీసుకువెళ్లాలి. ఖచ్చితంగా మార్పు వస్తుందన్న నమ్మకంతో ముందుకు వెళ్లాలి. క్రియాశీలక సభ్యత్వం ద్వారా ప్రతి గ్రామంలో జనసేన క్రియాశీలక సభ్యులున్నారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉంది. జనసేన పోటీ చేస్తే ఈ సీటు ఖచ్చితంగా గెలుస్తుందనే స్థాయికి వచ్చాం. ఓటరు లిస్టుల విషయంలో నిర్లక్ష్యం వద్దు. మరో ఆరు నెలలు కష్టపడండి. రెండు నెలల క్రితం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ పూర్తిగా మంగళగిరికి మార్చేశారు. ఇక మీదట ఇక్కడి సమావేశాలు ఏర్పాటు చేసుకోబోతున్నాం” అన్నారు.

**బ్రహ్మ రాక్షసుడిను గద్దె దించాలంటే కలసి పోరాటం చేయాలి : నాగబాబు**

పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు మాట్లాడుతూ “ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ పార్టీకి లేని యువశక్తి జనసేన పార్టీకి ఉంది. ఆ యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే అద్భుత మార్పును తీసుకురాగలుగుతాం. పార్టీ సీనియర్లు, యువత కలిసి కార్యక్రమాలు చేయాలి. రాజకీయాల్లో కొత్తతరాన్ని ప్రోత్సహించకపోతే పార్టీ నష్టపోతుంది. మనం యుద్ధం చేయబోతున్నది ఒక బ్రహ్మరాక్షసుడితో… మనలో మనం కొట్టుకొని పలుచన కాకూడదు. అందరం ఒక్క తాటిపైకి వచ్చి పోరాటం చేస్తే ఆ బ్రహ్మ రాక్షసుడిని గద్దె దించడం కష్టమైన పని కాదు. నిస్వార్థమైన నాయకుడి నాయకత్వంలో మనం పని చేస్తున్నాం. 2014 సార్వత్రిక ఎన్నికల్లో జనం కోసం, రాష్ట్రం కోసం పోటీ చేయకుండా నిస్వార్థంగా బీజేపీ, టీడీపీకి మద్దతు తెలిపారు. ఆయన వ్యక్తిత్వం నుంచి ఎంతో కొంత తీసుకొని పాటిస్తే మనుషులుగా మనం గొప్పగా ఎదుగుతాం. పవన్ కళ్యాణ్ గురించి మా అమ్మ దిగులు చెందుతుంటే ఒకటే చెప్పాను… కళారంగానికి అన్నయ్యను, సమాజానికి కళ్యాణ్ను వదిలేయ్.. అక్కడ వాళ్లను కోట్లాది మంది ఆరాధిస్తున్నారు. నీలాంటి ఎందరో తల్లుల ఆశీర్వాద బలం వాళ్లకు ఉంది అని ఓదార్చాను. రాష్ట్రంలో జనసైనికులు, వీరమహిళలు ఎంత ఎనర్జిటిక్గా ఉన్నారో… విదేశాల్లో కూడా అంతే ఎనర్జిటిక్గా ఉన్నారు. యూకే, జర్మనీ, ఐర్లాండ్, నెదర్లాండ్స్లో ఈ మధ్య పర్యటించి పార్టీ మద్దతుదారులను కలిశాను. అందరూ చాలా మోటివేటింగ్గా ఉన్నారు. వాళ్లందరికీ ఒకటి చెప్పా ను. మీరు ఇండియా వచ్చి పార్టీ కోసం పని చేయలేకపోతే సోషల్ మీడియా ద్వారా అయినా మీ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పండి. ఎలక్షన్ వారం, పది రోజుల ముందు వచ్చి ఒక్కొక్కరు పదిమందిని ప్రభావితం చేయండి చాలు మార్పు సాధ్యమవుతుందని చెప్పాను. కుటుంబం కోసం ఒక వ్యక్తి.. గ్రామం కోసం కుటుంబం… రాజ్యం కోసం గ్రామం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని, ఇదే జనసేన సిద్ధాంతం. గతంలో ఒక వ్యక్తిని చూసి మరో వ్యక్తికి ఓటు చేశారు. తరువాత తండ్రిని చూసి కొడుక్కి ఓటేశారు. ఇప్పుడు మీ పిల్లల భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్కి ఓటేయండి” అన్నారు.

# జగన్ అనే దుష్ట పాలకుడిపై సమష్టిగా పోరాడదాం

(మొదటిపేజీ తరువాయి)

ఎలా తగులబెట్టిశారో చెబుతూ విలపించాడు. మహిళల అదృశ్యం మీద నేను మాట్లాడినప్పుడు చాలా మంది ఇలా మాట్లాడారేంటి అనుకున్నారు. ఎన్ సీఆర్బీ డేటా ప్రకారమే నేను విషయం చెప్పాను. అదే విషయాన్ని ఇటీవల పార్ల మెంటులోనూ కేంద్ర ప్రభుత్వం తెలియచేసింది. ఆంధ్రప్రదేశ్ లో విపరీతంగా మానవ అక్రమ రవాణా జరుగుతోంది, చిన్న పిల్లల అదృశ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మూడో స్థానంలో ఉంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యర్థి కూడా ఇదే విషయాన్ని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో భయంకరంగా మానవ అక్రమ రవాణా జరుగుతోందన్నారు. ఇటీవల తిరుపతి ఎస్పీని కలిసినప్పుడు ఆయన కూడా ఆడపిల్లలు, మహిళలు అదృశ్యంపై అలా ఎలా మాట్లాడారు అంటూ నన్ను ప్రశ్నించారు. నా దగ్గర ఉన్న ఎన్సీఆర్బీ డేటా, నిఘా వర్గాల సమాచారం మేరకే మాట్లాడానని ఆయనకు చెప్పాను. ఆ అధి కారి ఏదేదో చెప్పారు. రేప్ చేసిన వారు దొంగతనానికి వచ్చారని చెప్పినప్పుడు రాష్ట్ర హోమ్ మంత్రిని ప్రశ్నించే ధైర్యం మీకు లేకపోయిందే అని కూడా అడిగాను, నేను పూర్తి వివరాలతోనే మాట్లాడతాను.

**బలంగా పోరు చేద్దాం**

జగన్ అనే దుష్టపాలకుడి మీద సమష్టిగా మనమంతా పోరాటం చేయాలి. అందరం నిబద్దతగా పని చేయండి. రాక్షస పాలన నుంచి ఏపీని కాపాడుకుందాం. ఈసారి రక్షించకపోతే రాష్ట్రాన్ని మర్చి పోవచ్చు. బలమైన భావజాలం కలిగిన జనసేన పార్టీ లాంటి వ్యక్తుల సమూహమే ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు కోసం ప్రాణాలకు తెగించి పోరాడాల్సిన సమయం ఇది. ప్రజలు మనల్ని బలంగా నమ్ముతున్నారు.

**విశాఖ వారాహి యాత్ర ప్రభంజనం కావాలి**

సుందరమైన సాగరనగరంగా, ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన విశాఖ నగరం వైసీపీ పాలనలో ఆర్గనైజ్డ్ క్రైమ్కు కేరాఫ్ అయ్యింది. ఏకంగా లోక్సభ సభ్యుడి కుటుంబ సభ్యులనే కిడ్నాప్ చేసే సంస్కృతి అక్కడ పెచ్చరిల్లింది అంటే సామాన్యుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సహజ సిద్ధంగా ఏర్పడిన కొం డలను మింగేశారు. కనిపించిన ప్రతి భూమిని కొల్లగొట్టారు. ఎర్రమట్టి దిబ్బలను మాయం చేశారు. ఇలా ఒకటి రెండు కాదు విశాఖ నగరంలో చేయకూడని ఎన్నో ఆకృత్యాలు వైసీపీ నేతలు చేశారు. వారాహి యాత్ర పూర్తయ్యేలోపు విశాఖలో జరిగిన విధ్వంసం దేశం మొత్తానికి తెలియాలి. విశాఖను వైసీపీ ఎంత మేర నాశనం చేసిందో ప్రజలందరికీ అర్థమయ్యేలా వారాహి యాత్ర ద్వారా తెలియచేద్దాం. విశాఖ నగరంలో వైసీపీ వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదని సామాన్యుడు సైతం విశ్వసించేలా ప్రభంజనంలా జనసేన పార్టీ వారాహి విజయ యాత్ర విశాఖలో సాగాలి” అన్నారు.

# జగన్ రెడ్డి తప్పులను ఏ దేవుడు క్షమించడు

**గుంటూరు (జనస్వరం) :** అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకొని ప్రజాకంతక పాలనతో ఆరు కోట్ల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ సరిదిద్దుకోలేని తప్పుల్ని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఏ దేవుడూ క్షమించడని జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఆదివారం 16వ డివిజన్ పరిధిలోని ఏటుకూరు గ్రామంలో జగనన్న కాలనీలను జనసేన పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేరేళ్ళ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే పేదల్ని ఇంతగా దగా చేసిన రాజకీయ నాయకున్ని చూడలేదని భవిష్యత్‌లో కూడా చూడలేమని జగన్ రెడ్డి పాలనపై విరుచుకుపడ్డారు. పేదల పేరుతో వేల కోట్లు దోచుకున్న అధికార పార్టీ నేతలకు పేదల ఉసురు తగలకుండా ఉండదన్నారు. ఆకాశానికైనా ఒక హద్దు అనేది ఉంటుందని వైసీపీ నేతల అవినీతికి మాత్రం హద్దు ఆపూ ఏమి లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి మాయమాటలు నమ్మి ఈ సారి కూడా వైసీపీకి ఓటు వేస్తే రాష్ట్రాన్ని మొత్తంగా అమ్మేస్తాడని నేరేళ్ళ సురేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో నీళ్లు, బురద తప్ప ఇల్లు లేవన్నారు. గత సంవత్సరం ఏ స్థాయిలో నిర్మాణాలు ఉన్నాయో ప్రస్తుతం కూడా అలాగే ఉన్నాయని ఎలాంటి పురోగతి లేదని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉండే ఈ ఎనిమిది నెలల కాలంలో పేదలకు ఎలా ఇల్లు నిర్మించి ఇస్తారని ప్రశ్నించారు. పశువులకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన జగనన్న కాలనీలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యుద్ధప్రాతిపదికన ఇళ్లను నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో జనసేన పార్టీ పేదల పక్షాన పోరాడుతుందని వడ్రాణం మార్కండేయ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, ఉపాధ్యక్షురాలు బిట్రకుంట మల్లిక, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య, రాష్ట్ర రెల్లి సంఘం నాయకులు సోమి ఉదయ్, గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, యడ్ల నాగమల్లేశ్వరరావు, కటకం శెట్టి విజయలక్ష్మి,, నగర ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి ఉదయ్, కార్యదర్శులు బండారు రవీంద్ర, పావులూరి కోటేశ్వరరావు, తోట కార్తీక్, పులిగడ్డ గోపి, మాదాసు మాధవ, తిరుమలశెట్టి కిట్టు, మహంకాళి శ్రీనివాసరావు, మిద్దె నాగరాజు, దాసరి వెంకటేశ్వరరావు, మధులాల్, కాపు సంక్షేమ సేన గుంటూరు జిల్లా కార్యదర్శి ప్రతివాడ గంగాధరరావు, కోమ్మా వాసు, దాసరి వాసు, శివాలశెట్టి శ్రీనివాసరావు, జిడుగు నాగయ్య, దాది ఆంజి, అములోతు నాగరాజు, కవలాశ్రీను, వీర మహిళలు పాకనాటి రమాదేవి, నిశ్శంకరరావు అనసూయ, జంజనం మల్లేశ్వరి, మేకల సాంభ్రాజ్యం హరిసుందరి, ఆసియా, ఆషా, రాజనాల నాగలక్ష్మి, ఆరుణ, బడే నాగేశ్వరరావు, పవన్ వెంకి, సంజీవ్ వివిధ డివిజన్ల అధ్యక్షులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆమదాలవలస (జనస్వరం) :** పూజారిపేటలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన, పెద్ద దిక్కు "మునకాల ప్రభాకర్ రావు" ఇటీవల ఆకస్మాత్తుగా చనిపోయారు. ఆ కుటుంబం (8 సంవత్సరాల చిన్న పాప) చాలా ఇబ్బందుల్లో ఉన్నారని విషయం తెలుసుకునీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకారంతో రూ.20,000 పార్టీ నాయుకులు పాత్రుని పాపారావు మాస్టర్, కొత్తకోట నాగేంద్ర (మండల అధ్యక్షులు), కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్ (ఎంపీటీసీ), అంబలా కొటేష్, సురేష్, తేజేశ్వర్రావు, అనూషకుమార్, సేపెన రమేష్, బాలకృష్ణ, చందు మనోహర్, వెంకిబాబు, రాము చేతులు మీదగా ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా పార్టీ ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చినటువంటి మన జనసేన పార్టీ కుటుంబ సభ్యులందరికీ కూడా పేరుపేరునా పార్టీ తరపున, ఆ కుటుంబం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరంతరాయంగా ఇంటింటికి జనసేన



**అనంతపురం (జనస్వరం) :** స్థానిక నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో.. ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, భవాని నగర్ మంజునాథ్, భవాని నగర్ సాయి కిరణ్, మహేష్, జిలాన్, బండారు తేజ, యువ తేజ, దేవరాయల విజయ్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, వెంకటకృష్ణ, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, వరప్రసాద్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద మైనారిటీ కుటుంబానికి ఆర్థిక సాయం

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** బ్లడ్ క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్న పేద మైనారిటీ కుటుంభానికి జనసేన పార్టీ ఆర్థిక సాయం. పట్టణంలోని రాజీవ్ నగర్‌కి చెందిన పేద మైనారిటీ మహిళ పర్వీన్, కుమారుడు రెహ్మాన్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడన్న విషయం శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా జగనన్న కాలనీల సందర్శనకు వెళ్ళినపుడు తెలియజేయగా, స్పందించిన వినుత కోటా ఇంటికి వచ్చి కలవమని చెప్పడంతో పట్టణంలోని వినుత ఇంటికి వచ్చి కలిసి ఆరోగ్య పరిస్థితి తెలియజేశారు. ప్రతి నెల ట్రీట్మెంట్ కోసం చెన్నై హాస్పిటల్‌కి వెళ్ళాలని తెలిపారు. హాస్పిటల్‌లో చికిత్స ఉచితంగా అందుతున్నా వృత్తి రీత్యా బీడీలు చుట్టే పనిలో కుటుంబం గడవడం కాస్త తరం అయ్యిందని బాబు ట్రీట్మెంట్ కోసం వెళ్ళిరావడనికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. సమస్య తెలుసుకున్న వినుత ప్రతి నెల వెళ్లి రావడానికి కావలసిన ఆర్థిక సాయం రూ.5,000లు ప్రతి నెల అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల వెళ్లి రావడానికి అయ్యే ఖర్చు రూ. 5,000లు పర్వీన్‌కి అందచేశారు. ఏ కష్టం వచ్చినా పార్టీ, పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.



# జగనన్న కాలనీలు జలమయం : ఏపీ శివయ్య



**చిత్తూరు (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సూచన మేరకు క్షేత్రస్థాయిలో జగనన్న కాలనీల పరిశీలనలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం గుండ్లపల్లి రెవెన్యూ గ్రామపరిధిలో గల జగనన్న కాలనీలో ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇంటర్నల్ రోడ్స్ ఇటీవల కురిసిన వర్షాలకు జలమయమై నీటి కుంటలను తలపిస్తూ, పూర్తిగా దెబ్బతిన్నాయి. తద్వారా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం కొరకు కావలసిన ఇటుక సిమెంటు తదితర సామాగ్రిని ఇళ్ల వద్దకు తీసుకొని వెళ్ళుటకు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగాఅధికార పార్టీకి చెందిన కార్యకర్తలు మాత్రం ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి తమకు ఏమీ వర్తించని విధంగా వారికి నచ్చినట్లు రెండు ఇండ్లు కట్టే నిర్మాణ స్థలంలో ఒకే ఇంటి నిర్మాణం చేపట్టడం గమనార్హం. కాగా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తూ వైసీపీ వారికి కొమ్ము కాస్తూ వారి చర్యలను సమర్థించడం అధికార యంత్రాంగ స్వామి భక్తికి, అధికార పార్టీ ద్వంద నీతికి నిదర్శనం. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా నిర్మాణాలు చేపడుతున్న జగనన్న కాల నీలలో అవతలకు గుండ్లపల్లి జగనన్న కాలనీయే నిదర్శనం ఎక్కడ కానీ జగనన్న కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించక పోవడం ప్రభుత్వ చేతగాని తనమని ఏపీ శివయ్య విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని శివయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యం లో ఉద్యమానికి సిద్ధమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆశ్రమంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

**గుడివాడ (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక బేతవోలు శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా ఆశ్రమంలో ఉన్న తల్లులకు వర్షాకాలం రావడంతో వారు అనారోగ్యంతో ఇబ్బంది పడడంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా మేము చెప్పిన వెంటనే స్పందించి ఈ తల్లులకి వైద్యం అందజేసిన డాక్టర్ కోలా వెంకటేశ్వరరావుకి మా హృదయపూర్వక కృతజ్ఞతలు అని చివరి దశలో ఏ తోడు లేక ఒంటరిగా ఉంటున్న వృద్ధమాతలకు మా ఆర్కే వారియర్స్ ఎప్పుడు తోడుంటామాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, గంట అంజి, చరణ్ తేజ్, పందిళ్ళ శీను, జనసైనికులు పాల్గొన్నారు.



# రోడ్డు సమస్యను పరిష్కరించండి

## కలెక్టరేట్‌కు వినతి

**గజపతినగరం (జనస్వరం) :** జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గం నాయకులు మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి బొండపల్లి మండలం గరుడబిల్లి గ్రామంకి వెళ్లి ప్రధాన రోడ్డు మధ్యలో నాలుగు లైన్సు రైల్వే ట్రాక్ ఉండడంవల్ల తరచూ గేటు పడడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వెళ్లడానికి వీలు లేకుండా,తరచూ ఎంతమంది ప్రాణం కోల్పోయారు. దీనిపై కలెక్టర్‌కి వినత పత్రం ఇచ్చి వెంటనే బైపాస్ నిర్మించి త్వరగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అద్దడా మోహన్ రావు, డా.రవి కుమార్ మిడతాన, మండలం నాయకులు నాగా రాజు, పైడి రాజు, అప్పలనాయుడు, కామాదాసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బొబ్బిలి జనసేనపార్టీలోకి చేరికలు

**బొబ్బిలి (జనస్వరం) :** బొబ్బిలి నియోజకవర్గం రామభద్రపురం మండలం అప్పలరాజుపేట గ్రామంలో బంటుపల్లి దివ్య మరియు మహంతి ధనుంజయ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు చేతుల మీదుగా ఆ గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగధర్, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, వీర మహిళ జీ.రమ్య, జనసేన నాయకులు పొతల శివ శంకర్, ఎందువ సత్య, బొన్నాడ గణేష్, చీమల సతీష్, పారాది జనసైనికులు, అప్పలరాజుపేట జనసైనికులు, పెద్ద ఎత్తున ఆ గ్రామ మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు. చేరికలకు ముందు, అప్పలరాజుపేట గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు ఇంటికి ఇంటికి వెళ్లి జనసేన సిద్ధంతాలును, మేనిఫెస్టోను గ్రామ ప్రజలకు వివరించారు. ప్రజలు కోసం తన సంపాదనను సైతం దానం చేస్తున్న నీతి, నిజాయితీ పరుడైన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు.



## కొనసాగుతున్న ఇంటింటా జనసేన



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం నియోజకవర్గం వేణుగోపాల్ నగర్ పరిసర ప్రాంతాల నందు 4వ రోజు "ఇంటింటా జనసేన" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, భవాని నగర్ మంజునాథ్, భవాని నగర్ సాయి కిరణ్, మహేష్, జిలాన్, గోవర్ధన్, భువన్, అలోక్, హరి, మహేష్, రాజశేఖర్, రవి, శివ, నంద, నవీన్, బండారు తేజ, యువ తేజ, దేవరాయల విజయ్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, వెంకటకృష్ణ, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, వరప్రసాద్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపల్లెవాడలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**పోలవరం (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసైనికుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీలో భాగంగా పోలవరం మండలం, రేపల్లెవాడ గ్రామంలో గురువారం మండల అధ్యక్షులు గుణపర్తి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీకార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం ఇంచార్జి చిర్రి బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ప్రారంభించిన ఈ గొప్ప కార్యక్రమం వాళ్ళ ఎన్నో కుటుంబాలకు భరోసా ఉంటుందని, ఇప్పుడు 5,000 సభ్యత్వాలు అయ్యాయి కాబట్టి వచ్చే విడతలో పోలవరం నియోజకవర్గం నుంచి 15,000 సభ్యత్వాలు చేసేలా చూడాలని, పార్టీకి సంబందించిన గాజు గ్లాస్ గుర్తు అందరిలోకి తీసుకువెళ్లాలని, ఉన్న కొద్దీ సమయంలో జనసేన పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడాలని, ఈ అవినీతి, అసమర్థ ప్రభుత్వాన్ని గద్దే దించే వరకూ కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలోపాదం కృష్ణ, మామిడిపల్లి వరప్రసాద్, కరిబండి గనిరాజు, జానపాటి బాబి, మండల గ్రామ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జనసైనికుల కుటుంబానికి అండగా జనసేన



**పోలవరం (జనస్వరం) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు, జనసైనికుడు బద్దిరెడ్డి రవికుమార్ గత ఏడాది అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆయనకు ఇద్దరు చిన్న బిడ్డలు పేద కుటుంబం, అప్పట్లో పార్టీ పెద్దలు ఏమైనా కష్టం వస్తే ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పుడు తన భార్య బదిరెడ్డి అంజలికి తీవ్ర అనారోగ్యంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇచ్చిన మాటకు గాను గురువారం ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి రూ. 50,000లు బద్దిరెడ్డి అంజలి బిడ్డలకి ఇంచార్జ్ చిర్రి బాలరాజు చేతుల మీదుగా అందజేశారు. మాటలు చెప్పి చేతులు దులుపుకునే పార్టీ మాది కాదు, ఇచ్చిన మాటకోసం ఎంత వరకైనా వస్తామని, కార్యకర్తలు, జనసైనికులకు అండగా మేము ఉన్నామని చిర్రి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్ని, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, పాదం కృష్ణ, మండల కమిటీ సభ్యులు, క్రియాశీల వాలంటీర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాజకీయ చరిత్ర హీనుడిగా నిలిచిపోతాడు

- జగన్ రెడ్డి కాళ్ళ దగ్గర వ్యక్తిత్వాన్ని తాకట్టుపెట్టి బానిసలా బ్రతుకుతున్నాడు
- జలవనరుల శాఖని జల్సా వనరుల శాఖగా మార్చాడు
- పవన్ కళ్యాణ్‌ని తిట్టే శాఖకు వైసీపీ నేతలందరూ మంత్రులే
- అంబటికి ఎందుకు ఓటేసామా అని సత్తెనపల్లి ప్రజలు బాధపడని క్షణం లేదు
- పవన్ కళ్యాణ్ అడిగిన ప్రశ్నలకు ఇంత వరకు ఒక వైసీపీ నేత సమాధానం చెప్పలేదు
- సినిమాలపై పెట్టిన శ్రద్ధ పోలవరంపై పెడితే బాగుంటుంది
- జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్



**గుంటూరు, (జనస్వరం) :** తన వికృతమైన పోకడలతో రాష్ట్ర రాజకీయాల్లో మంత్రి అంబటి రాంబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోనున్నాడని జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ విమర్శించారు. పవన్ కళ్యాణ్ నటించిన బ్రో సినిమాపై ఇష్టానురీతిగా మాట్లాడటమే కాకుండా తాను కూడా పవన్ కళ్యాణ్ పై వివిధ రకాల పేర్లతో సినిమాలు తీస్తానంటూ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటంపై జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 22 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీనివాసరావు తోటలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో నవ చిత్రాల పేటిక పేరుతో తొమ్మిది చిత్రాల పేర్లను విడుదల చేసారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ రేపల్లేలో తంతే సత్తెనపల్లికి వచ్చిన రాంబాబు మాటలు విని వైసీపీకి ఓటేందుకు వేశామా అని సత్తెనపల్లి వాసులు బాధపడని క్షణం లేదన్నారు. జలవనరుల శాఖని జల్సా వనరుల శాఖగా మార్చి పరిపాలనను గాలి కొదిలేసి పవన్ కళ్యాణ్ పై గాలి కూతలు కూస్తున్నాడని మండిపడ్డారు. అంబటికి పోలవరం గురించి తెలియదు ప్రాజెక్టుల గురించి తెలియదు కానీ సినిమా కలెక్షన్స్ గురించి మాత్రం తెలుసని ఎద్దేవా చేశారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ బ్రో సినిమాలోని పృద్వీరాజ్ పాత్రని తనకు తాను ఆవహించుకొని తాను ఎంత పనికిమాలిన వాడినో మరోసారి అంబటి ప్రత్యక్షంగా ప్రజలకు తెలియచేసారని ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లు అంబటిని వన్ అవర్ స్టార్ అనుకున్నామని తీరా రెండు నిమిషాలకే పరిమితమైపోయాడన్నారు. పత్రికా సమావేశంలో పోలవరం గురించి మాట్లాడతాడని ప్రజలంతా ఎదురు చూస్తుంటే బ్రో సినిమా కలెక్షన్స్ చెప్పటంతో అంబటి తీరును ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని దుయ్యబట్టారు. సినిమాలపై పెట్టిన శ్రద్ధలో పది శాతం పోలవరంపై పెట్టి ఉంటే బాగుండేదన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడ నుంచున్నా అంబటి రాంబాబు గెలవడం కల్ల అని ఆళ్ళ హరి అన్నారు. అనంతరం మాటల్లోనే గంట – చేతల్లో చవట పేరుకే మంత్రి – పాలనలో కంత్రీ రూపం మారెన్.. కామం కామన్.. చెప్పేవి వైచీపి నీతులు – ఏరుకునేవి శవాలపై పేలాలు.. బుద్ధి బానిస అయింది – కులం వెలేసింది. రేపల్లె తన్నింది – సత్తెనపల్లి పొమ్మంటుంది. శాఖలో పట్టు లేదు – కమీషన్లలో విడుపు లేదు. నోరంతా అశుద్ధపు కంపు – కావాలి సంస్కారవంతమైన XXX సబ్బు అనే సినిమా పేర్లతో పోస్టర్లను విడుదల చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకరరావు, నగర కమిటీ నాయకులు చింతా రాజు, యడ్ల నాగమల్లేశ్వరరావు, బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, సోమి ఉదయ్, పులిగడ్డ గోపి, నర్సింహా, రామిశెట్టి శ్రీను, కొలసాని బాలకృష్ణ, నందూరి స్వామి, మిద్దె నాగరాజు, కోలా అంజి, పీ రమేష్, రఫీ, వడ్డె సుబ్బారావు, చిన్నా, ఫోటో బాలకృష్ణ, తాడికొండ శ్రీను, సెంట్రింగ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాలంపల్లి పంచాయతీలో జనసేన పార్టీలోకి చేరికలు



**మాడుగుల (జనస్వరం) :** జాలంపల్లి పంచాయతీలో జనసేన పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన రాయిపురెడ్డి కృష్ణ జాలంపల్లి పంచాయతీ రావుపాలెం గ్రామంలో మాడు గుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ చేతుల మీదుగా హరే రామ్ వెంకటేష్ వర్మ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో భారీగా చేరారు. మారయ్య మాట్లాడుతూ గ్రామంలో పలు సమస్యలను జనసేన పార్టీ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపరెడ్డి కృష్ణ మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో అధికారం లేకపోయినా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, రానుని ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక్క అవకాశం మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని, కనుక ఒక్క అవకాశం ఇవ్వవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హరేరామ్, గుమ్మడి అప్పారావు. బొడి శ్రీనివాస్, రామి శ్రీనివాస్, బచ్చల వెంకీ, బచ్చల రాము, బచ్చల రవి. కవ్వల రాజు, నల్లి పవన్ మరియు మాడుగుల మండల జనసేన నాయకులు ఘట్టా రామారావు, కోన శ్రీను, గుమ్మాల నానాజీ, రామ కృష్ణ, కాలింగి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ శ్రీనివాసరావు కుటుంబానికి అండగా జనసేన



**విశాఖ తూర్పు, (జనస్వరం) :** 15వ వార్డ్ ఓల్డ్ వెంకోజీ పాలెం ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న గుడివాడ శ్రీనివాసరావు ఆరోగ్యం బాగోక రెండు కిడ్నీలు ఫెయిల్ అవ్వడం బాధాకరం. శ్రీనివాసరావు భార్య వరలక్ష్మి పుట్టుకతో దివ్యాంగురాలు. శ్రీనివాసరావు, వర లక్ష్మి దంపతులకు ఇద్దరు పిల్లలు పాప టెన్త్ క్లాస్, బాబు సిక్స్ క్లాస్ చదువుతున్నారు. ఏమి చేసుకోలేని పరిస్థితిలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి వరలక్ష్మి ఒక విన్నపం పంపించారు. ఆ విన్నపం సుమన్ టీవీ ద్వారా వారి ఛానల్ లో ఆ వీడియో వేశారు. ఆ వీడియో చూసి స్పందించిన విశాఖ జనసేన పార్టీ టాక్సీ డ్రైవర్ల సంఘం వారితరపున 45000 రూపాయలు, ఐదు నెలలకి సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు పోగుచేసి జనసేన పార్టీ విశాఖ తూర్పు 15వ వార్డు నాయకులు పచ్చుతాల సాయిబాబాకి తెలిపారు. ఆయన వెంటనే స్పందించి ఆయన వంతుగా రూ. 6000లు ఆ కుటుంబానికి సాయం అందజేశారు. దివ్యాంగురాలైన వరలక్ష్మికి మూడు చక్రాల బండిని బాగు చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు జనసేన మద్దతు



**పాలకుర్తి, (జనస్వరం) :** గ్రామపంచాయతీ కార్మికులకు అండగా జనసేన పార్టీ ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వెల్తూరి నగేష్ అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన నిరావధిక సమ్మె 28వ రొజుకు చేరగా జనసేన నాయకులు జిపి సిబ్బందికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. జిపిఎస్ సిబ్బందికి పనికి తగ్గ వేతనం అందించాలని కార్మికులకు ప్రమాద బీభ సౌకర్యం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల డిమాండ్లను నెరవేర్చలేని ఎడల నిరవధిక సమ్మెను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తోరూర్ మండల డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, ఉపాధ్యక్షులు జలకం శివ, గట్ల సతీష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గాదె సమక్షంలో జనసేనలో నూతన చేరికలు

**గుంటూరు, (జనస్వరం) :** వేమూరు నియోజకవర్గం, చుండూరు గ్రామం నుంచి మండల అధ్యక్షులు అమ్మిసెట్టి శ్రీరాములు, వాగోలు రమేష్ అధ్వర్యంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జనసేన పార్టీలోకి పెనుగుదురు పాడు సర్పంచ్ శోభారాణి భర్త రుద్రపాటి బుజ్జిబాబు, మంచాల దిలీప్, దుగ్గిరాల సునీల్, మంచాల నాగబాబు నూతనంగా చేరారు. వీరిని అధ్యక్షులు వారు పార్టీ కండువా వేసి వారిని ఆహ్వానించారు. గతంలో వీరు వైసీపీ పార్టీలో పనిచేసి ఉన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి అలాగే పవన్ కళ్యాణ్‌పై అభిమానంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట మల్లిక, నారదాసు ప్రసాద్, శిఖా బాలు, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, నెల్లూరు రాజేష్, గోపిసెట్టి సాయి, వేమూరు నాయకులు పాల్గొన్నారు.



# టీడీపీ, వైసీపీకి చెందిన కీలకనేతలు జనసేన పార్టీలో చేరిక

**- వరస చేరికలతో రాజానగరం నియోజకవర్గంలో జనసేన ప్రభంజనం**



**రాజానగరం (జనస్వరం) :** రాజనగరం మండలం, చక్రద్వారబంధం గ్రామంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత, ఎన్నో గ్రామాల్లో రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తి సోడసాని శ్రీనివాసరావు వారి అనుచరులు 250 మంది (50 బీసీ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు) జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, విలువలతో ఆయన పార్టీని నడిపిస్తున్న తీరు అలానే రాజానగరం నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదల పెన్నిధిగా, సేవాతత్పరుడు పేరుగాంచిన జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల బలరామకృష్ణ నాయకత్వం, వారు చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు, నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరు నచ్చి టీడీపీ, వైసీపీ కీలక నేతలు, కార్యకర్తలు సుమారు 250 మంది జనసేన పార్టీలో చేరారు. వారందరినీ సాధర పూర్వకంగా ఆహ్వానిస్తూ జనసేన కండువా వేసి బత్తుల బలరామకృష్ణ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. రాజానగరం నియోజకవర్గంలో ఇతర పార్టీల నుండి వరుస చేరికలతో దూసుకుపోతున్న జనసేన పార్టీ ప్రభంజనానికి అడ్డుకట్ట వేయాలని ప్రత్యర్థి పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ఈరోజు చెప్పిన మాట ప్రకారం జనసేన పార్టీలో చేరిన సోడసాని శ్రీనివాసరావు, ఇతర నేతలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. మంచి సమాజం కోసం పరితపిస్తున్న పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడిచి, భావి తరాల భవిష్యత్తు కోసం మంచి సమాజాన్ని నిర్మిద్దామని, పార్టీలో నేతలకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు ఎవరికీ ఏ కష్టం వచ్చినా తనకు వెంటనే ఫోన్ చేయాలని, ఎలాంటి ఇబ్బంది అయినా ఎదుర్కొనటానికి సిద్ధంగా ఉన్నానని, పూర్తి సమయం పార్టీకే కేటాయిస్తానని, ఇతర పార్టీలో నుండి జనసేన పార్టీలో చేరుతున్న వారికి తగిన ప్రాధాన్యత, గౌరవం తప్పక ఇస్తామని త్వరలో ఏర్పాటు చేయనున్న అన్ని కమిటీలలో కొత్త పాత వారితో.. అన్ని కులాల, అన్ని మతాల వారితో సమతుల్యం సాధించేలా ఏర్పాటు చేసి.. అందరికీ ఆమోదయోగ్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్తానని చెబుతూ.. ఎన్నికలు దగ్గర పడుతున్న ఈ సందర్భంగా జనశ్రేణులందరూ అందరూ అప్రమత్తంగా ఉండి, జనసేన పార్టీ గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ అభివృద్ధికి, పేద ప్రజలకు వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు గానూ వారితో పాటు వారి సతీమణి "నాసేన కోసం నా వంతు" కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మిని దుస్సాలువాతో సత్కరించారు. జాయిన్ అయిన వారిలో నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత సోడసాని శ్రీనివాసరావుతో పాటు సోడసాని వెంకటేష్ (నాని), బి.సి నేత పితాని రాంబాబు, సోడసాని శ్రీనివాసరావు, బి.సి నేత కోట రాము, కురుమళ్ళ సూరిబాబు, బి.సినేత నిడదవోలు సూరిబాబు, సోడసాని శ్రీను, పిల్లా బ్రహ్మాజీ, బొంతల గోవింద్, ఈఉరి రామారావు, సోడాసాని కామేశ్వరరావు, పెద్దాడ గంగారావు, సుంకర వెంకటేష్, సుంకర నాగేశ్వరరావు, సోడసాని బ్రహ్మారావు, భూషంశెట్టి వీరబాబు, కురుమళ్ళ సత్తిబాబు, ప్రగడ బ్రహ్మం, నల్లిమిల్లి సురేష్, నిడదవోలు సాయి కిరీటి, బి.సి నేత నిడదవోలు వెంకటేష్ మామిడి ముసలయ్య, బంధం భీమన్న, సోడసాని దుర్గారావు, సోడసాని మణికంఠ, సోడసాని దొరబాబు ఇతర నేతలు కార్యకర్తలు ఉన్నారు. చక్రద్వారబంధం గ్రామ సీనియర్ నేతలు జాయిన్ చేయించినవారు గ్రామ జనసేన పార్టీ ప్రెసిడెంట్ ఆనందాల గోవింద్ భూషంశెట్టి అర్జున్, పేపకాయల నాగేశ్వరరావు, కురుమళ్ళ మహేష్, పితాని వెంకటేష్, ఈ ఊరి వీరబాబు, కడియం దుర్గారావు, శెట్టి శ్రీనివాసరావు, నాగవరపు చల్లారావు, దాకవరపు నాగు, పేపకాయల మణికంఠ, పెదపాటి వెంకన్న బాబు, నల్లిమిల్లి వీరబాబు, సోడసాని ఏడుకొండలు, కురుమళ్ళ పరమేశ్వర రావు, నాగవరపు నాగన్న, నల్లమిల్లి రామకృష్ణ (క్రిష్), శెట్టి సత్యనారాయణ, ప్రగడ కోదండ రాముడు, సోడసాని ప్రసాద్, చిక్కాల వరప్రసాద్, నిడదవోలు సతీష్, సోడసాని రామ్ కుమార్, కురుమళ్ళ తేజ, నేమాల దుర్గారావు, ఆళ్ల దొరబాబు, వట్టికూటి రాధా, సోడసాని మణికంఠ, సోడసాని వీరబాబు ఇతర జనసైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో "నాసేన కోసం నా వంతు" కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ సెక్రెటరీ మెడిశెట్టి శివరాం, సర్పంచులు కిమిడి శ్రీరాం, గల్లా రంగా, గుల్లింకల లోవరాజు, సీనియర్ నేతలు మద్దిరెడ్డి బాబులు, కొత్తపల్లి రఘు, మద్దిరెడ్డి బాబులు, యర్రంశెట్టి శ్రీను, అక్కిరెడ్డి వేణు, అరిగెల రామకృష్ణ, సంగుల తమ్మారావు, రంగుల రమేష్, బొబ్బరాడ వాసు, నాతిపాం దొరబాబు, వేగిశెట్టి రాజు, తోట అనిల్ వాసు, చాట్ల వెంకటేష్, గంగిశెట్టి రాజేంద్ర, పాలచర్ల రాజారావు, ముక్కపాటి గోపాలం, సోమన్న, రామిశెట్టి సతీష్, రఘునాదాపురం వీర్రాజు, రేలంగి బాబూరావు, ఎన్ఆర్కే, గండి జయసుధ, బచ్చు సుబ్బు, అలియా శ్రీను, డిఎంఎస్, యర్రంశెట్టి పొలారావు, దేవన దుర్గాప్రసాద్ ఇతర నేతలు, జనసైనికులు, వీరమహిళలు, చక్రద్వారబంధం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్దానం సమస్యపై లక్ష సంతకాల సేకరణ



**ఇచ్ఛాపురం (జనస్వరం) :** ఇచ్ఛాపురం జనసేన పార్టీ తరపున ఇంచార్జ్ దాసరాజు ఆధ్వర్యంలో ఉద్దానం కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారం కొరకు జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ 10వ రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం కవిటి మండల హెడ్ క్వార్టర్స్ లో గ్రామ దేవత చింతామణి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం జనసేన ఇంఛార్జి దాసరి రాజు నేతృత్వంలో జనసేన నాయకులు, జనసైనికులు కవిటి, కొత్తూరు గ్రామాలలో ప్రతి ఇంటికి, షాపులకి వెళ్లి కిడ్నీ సమస్య తీవ్రతను వివరించి లక్ష సంతక సేకరణ ముఖ్య ఉద్దేశ్యంను ప్రజలకు తెలియజేస్తూ వారి వద్ద నుండి సంతకాలు సేకరించారు. శనివారం ఈ లక్ష సంతకాల సేకరణ కార్యక్రమంలో సుమారు 2000 పైగా సంతకాలు సేకరించారు. కొంతమంది కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్న బాధితులు తమ గోడును జనసేన నాయకులకు తెలియజేసి, కిడ్నీ సమస్యపై పోరాటం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా, మున్సిపాలిటీ వార్డ్ ఇంఛార్జి రోకళ్ళ భాస్కర్, సర్పంచ్ అభ్యర్థి అంగ సురేష్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, రామకృష్ణ, ప్రవీణ్ బెహరా, రాజశేఖర్, ఈశ్వర్ ధనుంజయం, హేమా చలపతి, డి. రాజు, సతీష్, ఇ.రాజు, జగదీష్, నవీన్, చలపతి, బి.ప్రవీణ్, గిరి బెహరా, మురళి, రాజు, దేవ, మోహన్, సంతోష్, వాసు దేవ్, తడక రాజు, సంజు రౌలో పరశురామ్, త్రినాధ్, పండు, గబ్బర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల స్థానాలను భర్తీ చేయాలి : రామ శ్రీనివాస్



**రాజంపేట (జనస్వరం) :** అన్నమయ్య జిల్లా, రాయచోటి మండల పరిధిలోని ఏ.పి మోడల్ స్కూల్, కాలేజిలో ఇంటర్మీడియట్ "ఎం ఈ సి' గ్రూప్ కు సంబంధించి సుమారు 40 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. వీరికి కామర్స్ సబ్జక్ట్ లెక్చరర్స్ లేక గత మూడు నెలల నుంచి సిలబస్ చెప్పేవారు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ శుక్రవారం విద్యార్థుల సమస్యలు ప్రిన్సిపాల్ రేఖ దృష్టికి తీసుకెళ్లగా పై అధికారులకు నివేదిక పంపామని తెలియజేశారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటివి పలు రకాల సమస్యలు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఏ.పి మోడల్ స్కూలల్లో, కాలేజీలల్లో అలానే కస్తూరిబా స్కూల్ టీచర్లు, లెక్చలర్ల కొరత సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారంటూ.. సంబంధిత శాఖ ప్రభుత్వ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూల్, కాలేజీలకు చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థుల సమస్యలను యుద్ధప్రాతిపదికన టీచర్ల కొరతను పరిగణలోకి తీసుకుని వెంటనే ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయాలని జనసేన పార్టీ తరపున విద్యాశాఖ మంత్రికి, వైసీపీ అగ్రనాయకత్వానికి హెచ్చరిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ లీడర్ గంతల చెన్నకృష్ణ, స్థానిక పార్టీ నాయకులు రియాజ్, షబ్బీర్ అలీ, శ్రీకాంత్, నాగరాజ, శ్రీను చరణ్, జనసైనికులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెకు జనసేన సంఘీభావం




**జగిత్యాల (జనస్వరం) :** జగిత్యాల జిల్లా, సారంగా పూర్ ఎం.పి.టి.ఓ కార్యాలయం ఎదుట పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెలో పాల్గొని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్ధన్ జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ.. కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పట్టించు కోకుండా వారు 30 రోజులుగా సమ్మె చేస్తున్న వారిని అనాధలుగా రోడ్ల మీదికి తెచ్చారన్నారు. మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేసి పి.ఆర్.సిలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను 19000 వేలు కనీస వేతనంగా ఇవ్వాలన్నారు. పి ఎఫ్ ఈ యస్ ఐ ప్రకారం బీమా గ్రాట్యుటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన కార్మిక కుటుంబాలకు 10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికుని దహన సంస్కారాలు 30 వేలు ఆర్థిక సాయం, వయసు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే వారి కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కార్మికుల సహజ మరణానికి 5 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, పంచాయితీ కార్మికుల డిమాండ్లని తక్షణమే ప్రభుత్వం నెరవేర్చి కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేసారు. ఈ పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెలో జనసేన పార్టీ తరుపున వారికి మద్దతుగా జగిత్యాల నియోజక వర్గ ఇంచార్జి బెక్కం జనార్దన్‌తో పాటు జనసేన పార్టీ జగిత్యాల మండల అధ్యక్షులు బొల్లి రాము ఉపాధ్యక్షులు బొల్లి లక్ష్మణ్, జనసేన పార్టీ కార్యకర్తలు రమేష్ మహ్మద్ ఆజీ తదిరతులు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.

## కీర్తనపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అలిపిరి పి.ఎస్‌లో కేసు నమోదు



**తిరుపతి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తనపై బుధవారం ఓ టీవీ ఛానల్ డిబేట్లో వైసిపి నేత చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ మరియు ముఖ్య నేతలు గురువారం సాయంత్రం అలిపిరి పోలీస్ స్టేషన్ వద్ద ఎ ఎస్పీ కి సంబంధిత వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన మెగా మెడికల్ క్యాంప్

**ప్రత్తిపాడు (జనస్వరం) :** ప్రత్తిపాడు మండలంలో శనివారం ఏలూరు గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

## జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం



**కొల్లాపూర్ (జనస్వరం) :** చిన్నంబాయి, కోడేరు, కొల్లాపూర్ మండల జనసేన నాయకులు, కార్యకర్తలతో జనసేన పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బైరపోగు సాంబశివుడు శనివారం సమావేశమై జనసేన పార్టీ భవిష్యత్ కార్యచరణ గురించి చర్చించారు.

## కొల్లాయివలసలో గడపగడపకు జనసేన




**నెల్లిమర్ల (జనస్వరం) :** పూసపాటిరేగ మండలంలోని ఏరుకొండ గ్రామంలో మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో భాగంగా లోకం మాధవి ప్రతిగడపకి పర్యటించి, స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు. వాటిలో ముఖ్యంగా నాలుగు ఏళ్లు గడుస్తున్నా ఇంటి బిల్లులు మంజూరు అవ్వకపోవడం, అలాగే యాతపేటలో నీటి సమస్య, సరైనటువంటి రోడ్లు కానీ కాలువలు కానీ లేకపోవడం వంటి సమస్యలు గ్రామస్తులు మాధవి దృష్టికి తీసుకొని వచ్చారు. సమస్యలు విన్న మాధవి ఆ సమస్యలపై వినతిపత్రం సంబంధిత అధికారులకు ఇచ్చి బాధితులకి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. అలాగే జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసుని, పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో పూసపాటి రేఖ మండల అధ్యక్షులు జలపారి శివదొర, గుడివాడ జెమ్మి రాజు, జి శ్రీనివాస్ ఎస్ శ్రీనివాసరావు జి త్రినాథ్ సిహెచ్ శ్రీనివాస్ వీర మహిళలు పాల్గొన్నారు.

## జనఘోష-జనసేన భరోసా



**ఉరవకొండ (జనస్వరం) :** బెళుగుప్ప మండల కేంద్రంలో జనఘోష-జనసేన భరోసా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బెళుగుప్ప మండల అధ్యక్షుడు కాసంశెట్టి సుధీర్ అధ్వర్యంలో ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ హాజరయ్యారు. జనఘోష -జనసేన భరోసా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం జనసేన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్లి జనసేన పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తూ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న మంచిపనిని, షణ్ముఖ వ్యూహం గురించి ప్రజలకు వివరిస్తు వై.కా.పా. ప్రభుత్వం చేసిన అవినీతిని యెండ కడుతు వై.సి.పి. విముక్త ఆంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా జనసేన పార్టీ ప్రణాలిక సిద్దం చేసిందని పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడాలని బెళుగుప్ప గ్రామ ప్రజలకు కరపత్రం ద్వారా జనసైనికులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, విడపనకల్ మండల అధ్యక్షులు టి.గోపాల్, కూడేరు మండల అధ్యక్షులు నాగేష్, బెళుగుప్ప మండలఉపాధ్యక్షులు మధు, రామంజి, ప్రధాన కార్యదర్శులు నాని, మోహన్ జనసేన నాయకులు మంజు, మురళి, మణి, మల్లికార్జున, శేఖర్, రవినాయక్, భోగేష్, మనోజ్ పాల్గొన్నారు.




ఇటీవల కురిసిన భారీవర్షాలకు అతలాకుతలమైన రాష్ట్రం-అరకొర సహాయపనులు!!

## ఉపాధ్యాయులను నియమించుకుంటే జనసేన తరపున ఉద్యమిస్తాం: సిజి రాజశేఖర్

**పత్తికొండ (జనస్వరం) :** పత్తికొండ మోడల్ స్కూల్లో ఆగస్టు 11వ తారీకు లోపల టీచర్స్ ను నియమించుకుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి బైపాస్ రోడ్డు నందు ధర్నా చేస్తామని జనసేన నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ.. పత్తికొండలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ నందు టీచర్స్‌ను నియమించాలని, మొదట ఆర్డీవోకి, అలాగే జాయింట్ కలెక్టర్‌కి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినతి అందజేసి సమస్య తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు, అదేవిధంగా పత్తికొండ శాసనసభ్యురాలు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి తెలియజేశాం కానీ ఇంతవరకు ఈ స్కూల్ నందు టీచర్స్ ను నియమించలేదు, కావున మాకు విద్యార్థుల జీవితాలు కంటే ఏది ముఖ్యం కాదు, నాడు నేడు కింద మేము స్కూల్స్ ను అభివృద్ధి చేశామని చెప్పుకునే ఈ ముఖ్యమంత్రి స్కూల్లో టీచర్స్ ఎందుకు నియమించలేకపోతు




న్నాడు, ఇప్పటికైనా పిల్లలకు మేనమామ అని పిలిపించుకునే జగన్మోహన్ రెడ్డి మీకు చిత్తశుద్ధి అనేది ఏమాత్రం ఉంటే, స్కూల్స్ ఓపెన్ చేసి ఇప్పటికే 50 రోజులు అయినప్పటికీ ఇప్పటివరకు ఎందుకు మీరు నియమించలేకపోయారని జనసేన పార్టీ తరపున సూటిగా అడుగుతున్నా, ఈ పాఠశాల నందు టిజిటి మాథ్స్, పిజిటి మాథ్స్, పిజిటి బోటనీ, పిజిటి జువాలజీ, కంప్యూటర్ టీచర్, స్కూల్ నందు లేరు అలాగే, ఆఫీస్ స్టాఫ్, జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, లేరు మరియు హాస్టల్ స్టాఫ్ వార్డెన్ కుక్ లేనందువలన ఈ స్కూల్లో చదువుతున్న 700 మంది విద్యార్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారు, మరి కొందరు విద్యార్థులు చదువుకోలేక మధ్యలోనే ఆపేస్తున్నారు, ప్రైవేట్ స్కూల్‌కి వెళ్దామంటే ఫీజులు కట్టలేని పరిస్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు బాధపడుతూ ఇదే స్కూల్లో టీచర్స్ వస్తారని ఆశతో ధైర్యంతో అలాగే కొంతమంది స్టూడెంట్స్ ను మరికొందరు టీసీలు తీసుకువెళ్లి వేరే స్కూల్లో జాయిన్ చేస్తున్నారు, గత సంవత్సరం పూర్తిగా మాథ్స్ టీచర్ లేనందువల్ల ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు బోధించేవారు లేక ఇప్పటికే ఒక సంవత్సరం పిల్లలు జీవితం నాశనమైంది ఇప్పటికైనా, ఈ స్కూల్ నందు ఆగస్టు 10వ తారీకు లోపల టీచర్స్ నియమించకుంటే ఆగస్టు 11వ తారీకున జనసేన పార్టీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు నందు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి, స్కూల్లో టీచర్స్ ను నియమించినంతవరకు, బైపాస్ రోడ్‌లో ధర్నా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ఇస్మాయిల్, వడ్డే వీరేష్, రవికుమార్, నాగ, భూమేష్, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి డాక్టర్ కందుల చేయూత



**విశాఖ దక్షిణ (జనస్వరం) :** విశాఖ దక్షిణలో పవనన్న ప్రజా బాట కార్యక్రమం నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. శనివారం నాటికి ఈ కార్యక్రమం 82వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా చలవతోటలో మృతి చెందిన వరలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ పవనన్న ప్రజా బాట కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. వెళ్లిన ప్రతిచోట ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. సాధ్యమైన మేర ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల మంచి కోసం తాను ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిషోర్, జానకి, వాణి నాని, తేజ, ఉమా శంకర్, గణేష్, దక్షిణ నియోజకవర్గ యువ నాయకుడు కేదార్నాథ్, 32వ వార్డు ఇంచార్జ్, దక్షిణ నియోజకవర్గం యువ నాయకుడు కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## కోటి గ్రామంలో జనసేన పక్షాన సిమెంట్ బెంచీల ఏర్పాటు



**రాజానగరం (జనస్వరం) :** కోరుకొండ మండలం, కోటి గ్రామంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో రాజానగరం నియోజకవర్గం, జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణని ఆదర్శంగా తీసుకుని కోటి గ్రామం జనసేన పార్టీ వారు కోటి గ్రామం ప్రధాన కూడలిలో గ్రామస్తులు కూర్చునే సౌకర్యార్థం పలుచోట్ల సిమెంట్ సోఫాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి ప్రారంభించి ఈ బెంచీలు అందించిన నండూరి ఆంజనేయులును అభినందించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఇదే మాదిరిగా సేవాగుణం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ మేడిశెట్టి శివరాం, నండూరి ఆంజనేయులు, తన్నీరు తాతాజీ, నండూరి మంగరాజు, నండూరి శ్రీరామ్ మూర్తి, నండూరి కృష్ణ, చదువు నాగు, చదువు ముక్తేశ్వరరావు, దేవన కృష్ణ, ఉల్లి సూరన్న కాపు, అడబాల కృష్ణ, దేవుళ్ళు, రమణయ్య, గట్టి వంశీ, గట్టి శ్రీను, గణసల సురేష్, కేశంశెట్టి కాపు, దూరం మనీ, తోట అనిల్ వాసు, దేవన దుర్గ ప్రసాద్ (డిడి), యర్రంశెట్టి పోలారావు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమస్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl